ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -293 పేజీలు - 08 వెల - 04/- శనివారం 6 సెప్టెంబర్ 2025

## విద్యార్థుల భాద్యత గురువులది

# మీ భాద్యత మాది

### ఉపాధ్యాయ దినోత్సవంలో చంద్రబాబు

**రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటా**

**సరదాగా నవ్వుతూ..**

**నవ్విస్తూ టీచర్లతో మమేకం**

**మంత్రి లోకేశ్‌కు ఐటీ బాగా తెలుసు**

**కానీ నాతో పోటీ పడి పని చేయలేడు**

**నా గురువు ఇప్పటికీ నాకు గుర్తే**

**నేనూ టీచర్ కావాల్సినవాడినే**

**దేశంలో రాష్ట్రం నం.1 కావాలి**

**బోధనలో టెక్నాలజీ, వైవిధ్యం పెరగాలి**



గుంటూరు **సెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమని సీఎం అన్నారు. తన జీవితంలో ఉపాధ్యాయులను ఎప్పటికీ మరచిపోలేనని, విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసి, వారిలో స్ఫూర్తి నింపేది గురువులేనని కొనియాడారు. తన విద్యార్థి దశలో భక్తవత్సలం అనే ఉపాధ్యాయుడు తనకు స్ఫూర్తిగా నిలిచారని, ఆయన వల్లే తాను ఎంతో నేర్చుకున్నానని తెలిపారు. "నేను ఇప్పటికీ నిత్య విద్యార్థినే. ప్రతి రోజూ ఏదో ఒక కొత్త విషయం నేర్చుకుంటూనే ఉంటాను" అని ఆయన అన్నారు. తన కుమారుడు నారా లోకేశ్ చదువు విషయంలో తన భార్య భువనేశ్వరి పూర్తి శ్రద్ధ తీసుకున్నారని, ఆ క్రెడిట్ అంతా ఆమెకే చెందుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. **మిగతా 2లో...**

## జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను

# తీసుకు రాలేం

- ఏకరూప పన్ను విధానం మనదేశంలో అసాధ్యం
- కేంద్ర అర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి**
మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితమైనదని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను విధానాన్ని తీసుకురావడం అసాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కేంద్రం తీసుకొచ్చిన సంస్కరణలపై ఆమె మాట్లాడారు. తమ ప్రభుత్వానికి పౌరుల అవసరాలే ప్రథమ ప్రాధాన్యమని, ఆ తర్వాతే ఆదాయం గురించి ఆలోచిస్తామని పేర్కొన్నారు. టారిఫ్‌ల వల్ల ఎగుమతిదారులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారంపైనా కేంద్రం దృష్టిపెట్టినట్లు- తెలిపారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చే ప్రతిపాదనేదీ లేదని మరోసారి స్పష్టం చేశారు
**మిగతా 2లో...**



## ప్రజల ఆస్తులు దోచిపెడుతున్నారు..



**చంద్రబాబు గారూ...**

**మీరు అనుకున్నంత పనీ చేశారు: జగన్**

**చంద్రబాబుపై జగన్ ఫైర్**

**కమీషన్ల కోసమే కాలేజీల ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపణ**

**ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శ**

# తురకపాలెంలో మరణాలు

### ఎమర్జెన్సీ ప్రకటించాలని సీఎం చంద్రబాబు ఆదేశం

**తురకపాలెంలో వరుస మరణాలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**

**గ్రామంలో హెల్త్ ఎమర్జెన్సీగా పరిగణించాలని అధికారులకు స్పష్టం**

**శని, ఆదివారాల్లో ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశం**

**సోమవారం నాటికి అందరి ఆరోగ్య నివేదికలు సిద్ధం చేయాలని గడువు**

**'మెలియోయిడోసిస్' వ్యాధి లక్షణాలుగా అనుమానిస్తున్న వైద్యులు**

**కేంద్ర బృందాలు, అంతర్జాతీయ నిపుణుల సాయం తీసుకోవాలని సీఎం సూచన**

గుంటూరు**సెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి**
గుంటూరు జిల్లా తురకపాలెం గ్రామంలో గత రెండు నెలలుగా చోటుచేసుకుంటున్న వరుస మరణాలు తీవ్ర కలకలం రేపుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పరిస్థితిని సమీక్షించేందుకు రంగంలోకి దిగారు. గ్రామంలో నెలకొన్న పరిస్థితులను 'హెల్త్ ఎమర్జెన్సీ'గా పరిగణించాలని, తక్షణం చర్యలు చేపట్టాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. **మిగతా 2లో...**



## పెట్టుబడుల ఆకర్షణకు సహకరించండి

**ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ**

**ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ**



2లో.

## భారత్‌తో సంబంధాలు దిగజారాయి

### ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి

న్యూఢిల్లీ, **సెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి** ): భారత్– అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే భావంలో మాట్లాడారు. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.



## కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం

### మరణ మృదంగమే నిదర్శనం: షర్మిల



**గుంటూరు జిల్లా తురకపాలెంలో 8 నెలల వ్యవధిలో 32 మంది మృతి**

**అనుమానాస్పద మరణాలతో గ్రామస్థుల్లో తీవ్ర భయాందోళనలు**

**కలుషితమైన క్వారీ కుంట నీరే కారణమని ప్రాథమిక అనుమానం**

**ప్రభుత్వ వైఫల్యం వల్లే మరణాలని వైఎస్ షర్మిల తీవ్ర ఆరోపణ**

## భూభారతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం

**ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం**

**వివిఓ, విఆర్ఓల రద్దు వెనక అతిపెద్ద కుట్ర**

**జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి**



2లో.

# కెసిఆరే సుప్రీం

**ఏడాదన్నరగా తిరోగమన దిశలో పాలన**

**కాళేశ్వరంపై విమర్శలతో గోదావరి జలాలు వృథా**

**దెబ్బతిన్నరాష్ట్రప్రయోజనాలు, రైతు ప్రయోజనాలు**

**పనిపై దృష్టి పెట్టకుండా గూగుల్‌పై దృష్టి సారిస్తే ఎలా**

**లంబన్ బిఆర్ఎస్ సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు**

హైదరాబాద్,**సెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి**
బిఆర్ఎస్ పార్టీకి కెసిఆరే సుప్రీం అని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశంసించారు. లండన్ లో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. **మిగతా 2లో...**



# భూభారతతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం

## జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,**సెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి**
ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని గత ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏలను తొలగించిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ధరణి తప్పులను భూభారతితో సరిచేశామని అన్నారు. లేకుంటే వారి దుర్మార్గాలు తెలిసేవి కావని అన్నారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్వో, వీఆర్ఏలను తొలగించారు. నిజానికి తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు. గ్రామ పరిపాలన అధికారులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం చేతులమీదుగా జీపీవోలకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారని చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారని, కానీ ఆరోపణలు తట్టుకోలేక సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లు గత ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి అడగలేదు. వారి సమర్థత గుర్తించి ఇచ్చాం. ధరణితో పట్టు-కున్న దరిద్రాన్ని.. భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజలకు రెవెన్యూ అధికారుల వల్ల సమస్యలు రాలేదు. ధరణి వల్లే సమస్యలు వచ్చాయి. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే జీపీవోలు అందుబాటులో ఉండాలి. సాదాబైనామాల సమస్యలను అధికారులు పరిష్కరించాలని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# కెసిఆరే సుప్రీం

**(మొదటి పేజి తరువాయి)**
మేడిగడ్డ 3 పిల్లర్లు కుంగితే రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చు అని తెలియజేశారు. హైడ్రాతో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని ఎన్నారైలు పెట్టుబడులు పెట్టడం లేదని హరీష్ రావు విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల ప్రయోజనాలు దెబ్బ తినే విధంగా రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయడంపై దృష్టి సాధించకుండా గూగుల్ ప్రచారంపై దృష్టిపెట్టడం దురదృష్టకరమని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించిందని తెలిపారు. పాలకులే నెగెటివ్ మైండ్ సెట్‌తో ఉంటే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అనేక అద్భుతాలు సాధించింది. ఒకప్పుడు బెంగాల్ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది అనే నానుడి ఉండేది. కానీ కేసీఆర్ పాలనతో 'తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుంది' అనే కాడికి తెచ్చాం. గత 10 ఏండ్లలో తలసరి ఆదాయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రగామిగా ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో కూడా దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. జీఎస్‌డీపీ గ్రోత్‌లో తెలంగాణకు దరిదాపులో కూడా ఏ రాష్ట్రం లేదు. నల్లా ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని కేసీఆర్ అందించారు. మ్యానిఫెస్టోలో పెట్టు-కోకపోయినా ఇంటింటికీ తాగునీరు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్. అసెంబ్లీలో వచ్చే ఎన్నికల నాటికి ప్రతి ఇంటికి నల్ల ద్వార నీళ్లియ్యకపోతే ఓట్లు- అడుగను అని చెప్పిన గొప్ప నాయకుడు. మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని అందించి చూపించారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్‌లో పరిశ్రమలకు పవర్ హాలిడేస్ ఇచ్చేవారు. 4 గంటలకు కరెంటు- కట్ ఉండేది. గ్రామీణ ప్రాంతాల్లో 6 గంటల నుంచి 8 గంటల పవర్ కట్ ఉండేది. 60 ఏండ్లలో కాని పనిని కేసీఆర్ ఒక్క సంవత్సరంలో సాధించి 24 గంటల నాణ్యమైన కరెంటు-ను అందించారు.

# పెట్టుబడుల ఆకర్షణకు సహకరించండి

### ప్రధాని మోడీతో లోకేశ్ భేటీ

### ఎపి ప్రాజెక్టులపై మరోమారు చర్చ



న్యూఢిల్లీ **సెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 45 నిమిషాలపాటు ఈ భేటీ- కొనసాగింది. ఈ సందర్భంగా యోగాంధ్ర టేబుల్ బుక్‌ను ఆవిష్కరించారు ప్రధానమంత్రి మోదీ. ఏపీకి కేంద్ర ప్రభుత్వ సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో చర్చించారు లోకేష్. జీఎస్టీ స్లాబ్‌ల హేతుబద్ధీకరణ, సంస్కరణల అమలుపై ప్రధాని మోదీకి లోకేష్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి విద్యారంగంలో ఉపయోగించే పలు రకాల వస్తువులపై పన్ను తగ్గించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి లోకేష్. ఏపీలో పెట్టు-బడులు, పరిశ్రమల స్థాపన, సింగపూర్‌లో ఏపీ బృందం పర్యటన వివరాలను ప్రధానికి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. రాష్ట్రంలో ఐటీ-, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. మే 17న తన సతీమణి నారా బ్రాహ్మణి, కుమారుడు దేవాంశ్‌లతో మోదీని కలిసిన లోకేశ్.. నాలుగు నెలల వ్యవధిలో మళ్లీ ప్రధానమంత్రిని కలవడం విశేషం.

# తురకపాలెంలో వరుస మరణాలు...

## ఎమర్జెన్సీ ప్రకటించాలని సీఎం చంద్రబాబు ఆదేశం

**(మొదటి పేజి తరువాయి)**
శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించిన సీఎం, ఈ సమస్య మూలాలను గుర్తించి, ప్రజల్లో భరోసా నింపాలని స్పష్టం చేశారు.
గడిచిన జూలై, ఆగస్టు నెలల్లో గ్రామంలో పదుల సంఖ్యలో ప్రజలు అంతుచిక్కని వ్యాధితో మరణించడంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి, అసలు కారణాలను నిగ్గు తేల్చాలని సూచించారు. తక్షణ కార్యాచరణలో భాగంగా, ఈ శని, ఆదివారాల్లో ప్రత్యేక వైద్య బృందాలను గ్రామానికి పంపించి, ప్రతి ఒక్కరికీ నిర్దేశించిన 42 రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సోమవారం నాటికి గ్రామస్థులందరి 'హెల్త్ ప్రొఫైల్' సిద్ధం చేసి తనకు నివేదించాలని గడువు విధించారు. అనారోగ్యంతో తీవ్రంగా బాధపడుతున్న వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందించాలని స్పష్టం చేశారు.

**కేంద్ర బృందాల సాయం తీసుకోండి**

"తురకపాలెం సమస్యను తేలిగ్గా తీసుకోవద్దు. అవసరమైతే ఎయిమ్స్ సహా కేంద్ర వైద్య బృందాలను గ్రామానికి రప్పించండి. అంతర్జాతీయ వైద్య నిపుణుల సలహాలు తీసుకోవడానికి కూడా వెనుకాడొద్దు" అని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారం, భూమి ద్వారా కూడా బ్యాక్టీరియా వ్యాపించే ప్రమాదం ఉందని, అన్ని కోణాల్లోనూ పరిశోధన జరపాలని ఆయన ఆదేశించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించాలని, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. "కొత్తగా ఒక్క కేసు కూడా నమోదు కాకూడదు. ప్రతి రోగిని నిరంతర వైద్య పర్యవేక్షణలో ఉంచాలి. స్థానిక ప్రజల్లో నమ్మకాన్ని పెంచాల్సిన బాధ్యత మీదే" అని సీఎం స్పష్టం చేశారు.

**'మెలియోయిడోసిస్'గా అనుమానం!**

ఈ సమావేశంలో వైద్యాధికారులు తమ ప్రాథమిక పరిశీలన వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం బాధితుల్లో కనిపిస్తున్న లక్షణాలు 'మెలియోయిడోసిస్' అనే బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్‌ను పోలి ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. నిర్ధారణ కోసం రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపామని, 72 గంటల్లో తుది నివేదికలు వస్తాయని తెలిపారు. తురకపాలెంలో పశుపోషణ అధికంగా ఉన్నందున, జంతువుల నుంచి ఏమైనా బ్యాక్టీరియా వ్యాపించిందా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నామన్నారు.
గ్రామంలో డయాబెటిస్, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని, ఆల్కహాల్ వినియోగం కూడా అధికంగా ఉందని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. సమీపంలో ఉన్న స్టోన్ క్రషర్ల కారణంగా వాతావరణ నాణ్యతను కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. బాధితుల్లో చాలామందికి మొదట జ్వరం, దగ్గుతో ప్రారంభమై, ఆ తర్వాత ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయని వివరించారు. మెలియోయిడోసిస్ ప్రధానంగా భూమిలో, నిల్వ ఉన్న నీటిలో ఉండే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుందని, ముఖ్యంగా వర్షాకాలంలో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని వైద్యులు తెలిపారు. చర్మంపై ఉన్న గాయాల ద్వారా లేదా కలుషిత నీటి ద్వారా ఈ బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశిస్తుందని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యాధిపై మైక్రోబయాలజీ విభాగం కూడా లోతుగా అధ్యయనం చేస్తోందని అధికారులు వివరించారు.

# ప్రజల ఆస్తులు దోచిపెడుతున్నారు..

గుంటూరు**సెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి**
చంద్రబాబు గారూ... మీరు అనుకున్నంత పనీ చేశారు అంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం ప్రజా సంపదను కొల్లగొడుతోందని, కమీషన్ల కోసం ప్రభుత్వ ఆస్తులను తమ వారికి కట్టబెడుతోందని మండిపడ్డారు. ఎన్నికల ముందు సంపద సృష్టిస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజల ఆస్తులను పప్పుబెల్లాల్లా పంచుతున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలని కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం, అవినీతికి పరాకాష్ఠ అని జగన్ అభివర్ణించారు.

**కమీషన్ల కోసమే ప్రైవేటీకరణ**

వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం వెనుక భారీ కుట్ర ఉందని జగన్ ఆరోపించారు. "ప్రజల ఆస్తులను దోచుకోవడానికే మీరు మంత్రివర్గ సమావేశాలు పెడుతున్నట్టుంది. కమీషన్ల కోసం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ద్వారా మీరు చరిత్రహీనులుగా మిగిలిపోతారు" అని చంద్రబాబును ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నిర్ణయం రాష్ట్రానికి శాశ్వతంగా అన్యాయం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**మా హయాంలో 17.. మీ హయాంలో సున్నా**

రాష్ట్రంలో వైద్య విద్య అభివృద్ధిపై చంద్రబాబుకు చిత్తశుద్ధి లేదని జగన్ విమర్శించారు. "1923 నుంచి 2019 వరకు రాష్ట్రంలో కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉంటే, పద్మావతి కాలేజీతో కలిపి 12 ఉన్నాయి. మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న మీరు ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ అయినా కట్టారా? మేం ఐదేళ్లలో 17 కొత్త కాలేజీలు ప్రారంభిస్తే, వాటిలో 5 ఇప్పటికే పనిచేస్తున్నాయి. మీరు బాధ్యతగా పూర్తి చేసి ఉంటే ఈ ఏడాదికి మిగిలిన కాలేజీల్లో కూడా తరగతులు మొదలయ్యేవి కదా?" అని ప్రశ్నించారు.

**విద్యార్థులకు తీరని అన్యాయం**

వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్లు 2,360 నుంచి 4,910కి పెరిగాయని, తమ హయాంలోనే సుమారు 800 కొత్త సీట్లు అందుబాటులోకి వచ్చాయని జగన్ గుర్తుచేశారు. "తమ పిల్లలను డాక్టర్లను చేయాలని తల్లిదండ్రులు ఆస్తులు అమ్ముకుని ఉక్రెయిన్, రష్యా వంటి దేశాలకు పంపిస్తున్నారు. అలాంటిది, మన రాష్ట్రంలోనే అందుబాటులోకి వస్తున్న వైద్య విద్యను నాశనం చేయడం ఎంతవరకు సమంజసం?" అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.

**భూముల కోసమే కుట్రపూరిత ప్లాన్**

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రావడం వల్ల ఆ ప్రాంతాల్లో భూముల విలువ అమాంతం పెరిగిందని, ఆ భూములు, భవనాలను కొట్టేయడానికే ప్రైవేటీకరణ ప్లాన్ వేశారని జగన్ ఆరోపించారు. "పులివెందుల కాలేజీకి ఎన్ఎంసీ సీట్లు ఇస్తే, వద్దంటూ లేఖ రాసినప్పుడే మీ కుట్ర బయటపడింది. పేదలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందకుండా అడ్డుకుంటున్నారు" అని విమర్శించారు. ప్రతి జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్య రంగాలు సమతుల్యంగా ఉండాలన్న కనీస అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.

**ఆరోగ్యశ్రీని చంపేశారు**

రాష్ట్ర ప్రజలకు సంజీవని లాంటి ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా చంద్రబాబు ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "గత 15 నెలల్లో నెట్‌వర్క్ ఆసుపత్రులకు ఇవ్వాల్సిన రూ.4,500 కోట్లకు గాను కేవలం రూ.600 కోట్లు చెల్లించి, దాదాపు రూ.4,000 కోట్లు ఎగ్గొట్టారు. దీనివల్ల పేదలకు వైద్యం అందకుండా పోయింది" అని అన్నారు. రూ.1000 దాటిన ప్రతీ వైద్యానికి వర్తించేలా, 3,257 ప్రొసీజర్లకు ఉచిత వైద్యం అందించే పథకాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు.

**'ఆరోగ్య ఆసరా'కు మంగళం**

శస్త్రచికిత్స చేయించుకున్న పేదలకు విశ్రాంతి సమయంలో నెలకు రూ.5 వేలు అందించే 'ఆరోగ్య ఆసరా' పథకాన్ని కూడా ప్రభుత్వం సమాధి చేసిందని జగన్ విమర్శించారు. ఈ పథకానికి 15 నెలల్లో చెల్లించాల్సిన రూ.600 కోట్లను పూర్తిగా ఎగ్గొట్టారని ఆయన తెలిపారు. తమ హయాంలో 95 శాతం కుటుంబాలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చామని, ఇప్పుడు కొత్తగా ఇన్సూరెన్స్ పేరుతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.

# జిఎస్టీ పరిధిలోకి పెట్రోల్,డీజిల్‌లను తీసుకు రాలేం

**(మొదటి పేజి తరువాయి)**
సామాన్యులపై పన్ను భారం తగ్గించేందుకే జీఎస్టీ విధానంలో ఈ సవరణలు చేసినట్లు తెలిపారు. జాతీయ మీడియా సంస్థ 'ఇండియాటు-డే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మల ఈ వ్యాఖ్యలు చేశారు. వన్ నేషన్- వన్ ట్యాక్స్ మంచి ఆలోచనే కానీ.. ఆచరణలో అది సాధ్యం కాదు. అభివృద్ధిలో వైవిధ్యాలు ఉన్నప్పుడు ఏకరూప జీఎస్టీ రేటును అమలు చేయడం అన్యాయమవుతుంది. మెర్సిడెస్ బెంజ్ కారు, హవాయి చెప్పులకు ఒకే పన్ను రేటు-విధించగలమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితంగా ఉంది. అభివృద్ధి చెందిన రంగాలు అధిక పన్నులను కట్టగలుగుతాయి. అభివృద్ధి చెందని రంగాలకు అది భారమవుతుంది. ఒకవేళ భారత్ అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి చెందితే అప్పుడు ఒకే పన్ను విధానం సాధ్యమవుతుందని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఈ సందర్భంగా విపక్ష కాంగ్రెస్ పార్టీపై ఆర్థిక మంత్రి విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు జీఎస్టీని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అంటూ ఎగతాళి చేసిన వారే.. ఇప్పుడు పన్ను సంస్కరణలు చేయగానే క్రెడిట్ తీసుకునేందుకు ఆరాటపడుతున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 91శాతం వరకు ఆదాయపు పన్ను విధించిన రోజులు ఉన్నాయని దుయ్యబట్టారు. జీఎస్టీలో సంస్కరణ వల్ల రాష్ట్రాలతో పాటు- కేంద్రానికి కూడా ఆదాయంలో కొంత కోత ఉంటుందని నిర్మలాసీతారామన్ తెలిపారు.

# భారత్‌తో సంబంధాలు దిగజారాయి

**(మొదటి పేజి తరువాయి)** భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు- కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు- సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు- ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# విద్యార్థుల భాధ్యత గురువులది మీ భాధ్యత మాది




**(మొదటి పేజి తరువాయి)**
గతంలో ఉపాధ్యాయుల బదిలీలు జిల్లా పరిషత్ ఛైర్మన్ల చేతుల్లో ఉండి అనేక విమర్శలకు తావిచ్చేవని, ఆ విధానాన్ని మార్చి పారదర్శకత కోసం తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రవేశపెట్టానని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ విషయంలో ఎలాంటి జాప్యం ఉండదని, డీఎస్సీ నోటిఫికేషన్లను సకాలంలో ఇచ్చి నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని, "తల్లికి వందనం" పథకంతో విద్యార్థులకు అండగా నిలుస్తోందని, ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ఆయన సత్కరించారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణ మృదంగమే నిదర్శనం: షర్మిల

గుంటూరు**సెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి**
గుంటూరు జిల్లాలోని తురకపాలెం గ్రామంలో అంతుచిక్కని మరణాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. గత ఎనిమిది నెలల వ్యవధిలో ఏకంగా 32 మంది గ్రామస్థులు అనుమానాస్పద రీతిలో మరణించడంతో స్థానికులు భయంతో వణికిపోతున్నారు. ఒకరి తర్వాత ఒకరు మృత్యువాత పడుతుండటంతో అసలేం జరుగుతుందో తెలియక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ వరుస మరణాలపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతుండగా, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
వివరాల్లోకి వెళితే, తురకపాలెం ఎస్సీ కాలనీలో సుమారు 250 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ కుటుంబాలన్నీ తాగునీటి అవసరాల కోసం స్థానికంగా ఉన్న ఒక క్వారీ కుంటపైనే ఆధారపడి ఉన్నాయి. అయితే, ఈ నీరు కలుషితం కావడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయా? లేక మరేదైనా అంతుచిక్కని వ్యాధి ప్రబలిందా? అనే కోణంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కలుషిత నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపారు. నివేదికలు వచ్చిన తర్వాతే మరణాలకు గల కచ్చితమైన కారణం తెలుస్తుందని అధికారులు చెబుతున్నారు. అయితే, నెలలు గడుస్తున్నా మరణాలు ఆగకపోవడంతో గ్రామస్థుల్లో భయం రెట్టింపవుతోంది. ఈ విషాద ఘటనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యానికి తురకపాలెం మరణాలే నిదర్శనమని ఆమె విమర్శించారు. "గత 5 నెలలుగా వరుస మరణాలు సంభవిస్తుంటే రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖ ఉన్నట్లా? లేనట్లా? ఇప్పటికి 35 మంది ఒకే విధంగా చనిపోతే కారణం కనుక్కొని, నివారించకపోవడం సిగ్గుచేటు" అని ఆమె మండిపడ్డారు. ప్రజలు ప్రాణభయంతో విలవిల్లాడుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని అన్నారు.

## ఈనెల 7న ఆదివారం చంద్రగ్రహణం రోజున కొత్తూరు సుబ్బరాయుడు ఆలయం మూసివేత..!

**-సోమవారం ఉదయం 5:00 గం.. ఆలయ శుద్ధి, సంత్ప్రోక్షణ అనంతరం భక్తులకు పునఃదర్శనము. -ఆలయ ఈవో యం. రామక్రిష్ణ**






**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు.పాణ్యం. సెప్టెంబర్ 05.**లిప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్. కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం ఈనెల 7న ఆదివారం చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం నివేదన అనంతరం 1:00 గంటలకు మూసి వేయబడునని ఆలయ ఈవో యం. రామక్రిష్ణ, ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, సురేష్ శర్మలు శుక్రవారం సంయుక్తంగా తెలిపారు. సోమవారం ఉదయం 5:00 గంటలకు ఆలయ శుద్ధి, సంత్ప్రోక్షణ, ఏకాంత సేవలు, అనంతరం భక్తులు పునఃదర్శనము, అభిషేకములు కల్పించబడునని ఈ విషయమును భక్తులందరూ గమనించగలరని అన్నారు.

# ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం.. రైతన్నలను ఆదుకోవాలి.

**ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసీపీ నే తలు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 05:**
రాష్ట్రంలో ఎరువుల కొరత, సాగునీరు అందక రైతన్నల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని, వెంటనే రైతన్నల కష్టాలను గట్టెక్కించాలని, ఎరువుల కొరత లేకుండా ప్రతి రైతుకు సాగుకు సరిపడా యూరియాను అందించాలని తక్షణమే ఆదుకోవాలని నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాష, వైసీనేతలు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ ఆమీర్ బాష, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, మాజీ పీఏసీఎస్ ఆధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయశేఖర్ రెడ్డి, నంద్యాల మండల అధ్యక్షుడు బసవేశ్వరరెడ్డి, కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్, దండె సుధాకర్, భాస్కర్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి, ఎర్రన్న, మరియు రైతులు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, సమస్యలపై సమావేశం నిర్వహించి వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 9వ తేది రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సమస్యల పై ఎరువుల



కొరతపై అన్ని జిల్లా కేంద్రాలలలో, మండల కేంద్రాలలో వైసీపీ నేతలు రైతులకు అండగా నిలిచి సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని జిల్లా కలెక్టర్లను వినతి పత్రం అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాష పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ... రైతేరాజు.. జై కిసాన్ ... జై జవాన్ అంటూ రైతులను దేశ ప్రజలు గుర్తిస్తే నేడు కూటమి నేతలు రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ సకాలంలో ఎరువులను, సాగునీటిని అందించలేక రైతన్నలను నష్టాల్లోకి కష్టాలోకి నెడుతున్నారని విమర్శించారు. రైతుల తరుపున నిలిచి వారి కష్టాలను తెలుసుకొనేందుకు వెళ్తున్న మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఆడుగడుగున అడ్డంకులు సృష్టించి రైతులపై అక్రమ కేసులు బనాయించడం కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. యూరియా కొరత లేదని చెబుతున్న ప్రభుత్వం ఎంత స్టాక్ వచ్చిందో చెప్పడం లేదని, సీఎం చంద్రబాబు దోచుకో...దాచుకో అన్న స్లోగన్ పాటిస్తున్నాడని విమర్శించాడు. రైతులను పార్టీలకు ఆతీతంగా చూడాలని అన్నదాతలను ఆదుకోవాలని కోరారు. ఎరువుల కోసం రైతులు క్యూలైన్లో ఉంటే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రైతులను అవహేళనగా...పెళ్లి పంక్షన్లలో భోజనాలకు క్యూలైన్లో నిలబడతారే..ఎరువుల కోసం ఎందుకు నిలబడలేరని అవమానకరంగా రైతులను మాటాడటం వారిని ఆపహాస్యం చేయడమేనని అన్నారు. వైసీపీ నేతలు మాట్లాడుతూ... ఎరువుల కోసం రైతులు రోడ్డునపడ్డారని, రైతులు లేనిదే దేశం లేదని, అన్నదాతకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు లేనిదే రాజ్యం లేదని ..కూటమి ప్రభుత్వం రైతులను కన్నీరు పెట్టిస్తున్నారని, సమస్యలను పరిష్కరించి రైతులకు అండగా నిలవాలని కోరారు.

# బాలఅకాడమీ పాఠశాలలో వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 05:**
నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ రవీంద్ర హై స్కూలు లో 5 వ తేదీ శు క్రవారము ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనముగా చేసుకోవడము జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ ఎం జీవి. రవీంద్రనాథ్ కరస్పాండెంట్ శ్రీ మతి మాధవీ లత ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ గొప్ప గురువైన డాఎ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని మన ఉపాధ్యాయుల దినోత్సవముగా జరుపుకుంటున్నాము. ప్రతి ఉపాధ్యాయుడు సమాజానికి మంచి పౌరులను అందించాలని, గురువు యొక్క విశిష్టతను గురించి అందరికి అర్థమయ్యేలా వివరించడము జరిగినది. పాఠశాల ఉపాధ్యాయులందరూ ఆటలు, పాటలు, ప్రసంగాల ద్వారా కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సార్, కరస్పాండెంట్ మేడమ్ ప్రిన్సిపాల్ సార్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరాఫ్ చేయాలి.

**రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్.**



**ఆంధ్ర ప్రగతిని నంద్యాల సెప్టెంబర్ 05:** నంద్యాల సాయిబాబా నగర్ నందు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కు వ్యతిరేకంగా నిరసన చేసిన సంఘాలు అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లి గ్రామంలో సోలార్ పరిశ్రమకు సేకరించిన భూముల వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పర్యటన చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ప్రభాకర్ రెడ్డి కి ఫోన్ చేసి నోటికి వచ్చినట్లు మాట్లాడిన గుమ్మనూరు జయరామును ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరాఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## నంద్యాల జిల్లా డిటిఓ గా జివి.శివారెడ్డి.

**జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిటిఓ.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 4:**
నంద్యాల జిల్లా, జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జివి శివారెడ్డి గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ ఎస్ యు 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

**-రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 5:**
విజయవాడ కేంద్రంగా సెప్టెంబర్ 12,13, 14 తేది లలో జరుతున్న రేవల్యూషనరి విద్యార్థి సంఘం (ఆర్ ఎస్ యు) 10 వ రాష్ట్ర మహాసభ లు జయప్రదం చేయాలని విజయవాడ కృష్ణలంక లో ఉన్న స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి తెలియజేశారు.
ఈ సందర్భంగా అందరికీ విద్య వైద్యము ఉపాధి లక్ష్యంగా ఆర్ ఎస్ యు పోరాటం చేస్తా ఉందని, ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ, ప్రైవేటు కార్పొరేట్ విద్యారంగానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసిన మా సంఘం 10 వ రాష్ట్ర మహాసభలలో అన్ని జిల్లాల నుంచి వస్తున్న ప్రతినిధులతో జిల్లాల వారీగా అన్ని ప్రభుత్వ రంగ అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమం ప్రకటిస్తామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ రంగము ప్రధానంగా గురుకుల పాఠశాలలో కస్తూరిబా పాఠశాలలో సంక్షేమ హాస్టల్ లో పరిరక్షణలో లోపం ఉందని, ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు చదువుతున్న ఈ రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంక్షేమ హాస్టల్ లో




సమస్యలతో నిండిపోయి ఉన్నాయని, రెండు మూడు హాస్టలకు ఒకే వార్డన్ ను సహాయ అధికారులు లేకపోవడం సకాలంలో మెస్ చార్జీలు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని కొన్ని సంక్షేమ హాస్టల్లో కు మౌలిక సదుపాయాలు కూడా లేకపోవడంతో విద్యార్థులు బాగా ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వము ప్రభుత్వ రంగ విద్యాసంస్థల పరిరక్షణకు ప్రత్యేకమైన చట్టం తెచ్చి ప్రభుత్వ రంగాన్ని కాపాడేందుకు ప్రత్యేకమైన నిధులు కేటాయించి పేద మధ్యతరగతి విద్యార్థులకు తోడుగా నిలచాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ లక్ష్యంగా ఆర్ ఎస్ యు భవిష్యత్తులో పోరాటాల కొనసాగిస్తుందని. రాష్ట్ర మహాసభల జయప్రదం కు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుముల్ల శ్రీధర్ నాయుడు, ఆర్ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొండం నాటి ప్రశాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాసిరెడ్డి రఘురాం రెడ్డి, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు అవినాష్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు నూకరాజు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్, విజయవాడ నగర అధ్యక్షుడు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రంపు నిర్ణయాలకు వ్యతిరేకంగా.. టారిఫ్ ల పెంపునకు వ్యతిరేకంగా పోరాడుదాం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 05:**
సెప్టెంబర్ ఆరవ తారీఖున అమెరికా అధ్యక్షులు ట్రంపు మన దేశానికి విధించిన సుంకాలకు వ్యతిరేకంగా ఈరోజు సిపిఐ కార్యాలయంలో సిపిఐ సిపిఎం పట్టణ కార్యదర్శులు కె ప్రసాద్ డి లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి నాగరాముడు సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఏ మహమ్మద్ గౌస్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట లింగం ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు సిపిఎం నాయకులు రామరాజు పాల్గొని మాట్లాడుతూ.. భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50 శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించడం జరిగింది. ఈ ప్రకటన ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు నిరసనలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఆరవ తారీకు నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ సర్కిల్లో సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంపు నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నిరసన కార్యక్రమం ఉంటుందని అన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 05:**
నంద్యాల పట్టణంలోని నబీ నగర్ ఓల్డ్ టౌన్ ప్రాంతంలో ఇక్రా స్కూల్ నందు మిలాద్-ఉన్-నబి సందర్భంగా ఆవాజ్ టీవీ మరియు కిమ్స్ హాస్పిటల్ కర్నూల్ వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిభిరం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్డియాలజిస్ట్ డా" శ్రీనివాస్ దాదాపుగా 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఏకో పరీక్షలు చేసి రోగ నిర్ధారణ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై



తగు సూచనలు చేశారు.ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన రావడం పట్ల ఆవాజ్ టీవీ నిర్వాహకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కొరకు ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ టీవీ ఎడిటర్ ఫిరోజ్,సోహైల్, కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్, సాదిక్,మైనార్టీ సంఘాల నాయకులు మహాబాషా, జుబేర్,సమీర్,అడ్వకేట్ సోహైల్ రాణ,హారిస్ బాషా,కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలి..!

**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్. -రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేస్తుంది.**

**ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి గురుపూజోత్సవం వేడుకలు.**

**48 మందికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానం. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**
















**ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 5:** ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం – 2025 కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్ నందు అత్యంత ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డీఈవో జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ముఖ్య అతిథులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలలో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం, చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి చక్కగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యే విధంగా వారిని తీర్చిదిద్దాలన్నారు. ఈసారి పదవ తరగతిలో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండేటట్లు చూడాలన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతితల్లికీ ఆర్థిక సహాయం అందించి తద్వారా వారి పిల్లలకు ఆర్థిక సమస్యలు తలెత్తకుండా వారి విద్యాభ్యాసం కొనసాగించేందుకు తల్లులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

1వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా అందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఉపాధ్యాయులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు మన భారత మొట్టమొదటి ఉపరాష్ట్రపతి అలాగే రెండవ రాష్ట్రపతిగా వ్యవహరించారన్నారు. ఆయన విద్యాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి 137 వ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం అత్యంత ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ బాగా పెరిగిందని విద్యార్థులు చదువుతోపాటు మిగతా విషయాలు కూడా తెలుసుకొని మంచి స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు టెక్నాలజీని మన గుప్పెట్లో పట్టుకొని విద్యార్థులకుఆన్లైన్ క్లాసెస్ చెప్పి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాలన్నారు.

మెగా డీఎస్సీలో 2600 మంది అభ్యర్థులు కర్నూలు నంద్యాల జిల్లా వారు ఉండడం మనమంతా ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ప్రభుత్వం అనునిత్యం విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని రాబోయే జనరేషన్ కు కొన్ని విలువలతో పాటు డిస్నిప్లిన్ కూడా పిల్లలకు నేర్పించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటివి ప్రతి స్కూల్లో కూడా ఉండాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఈ యాక్టివిటీస్ ఉంటే లీడర్షిప్ క్వాలిటీ బాగా పెరుగుతాయి పది మందిలో కలిసి ఏ విధంగా మాట్లాడాలి అని తెలుస్తుందన్నారు.

విద్యాశాఖ ప్రతి పాఠశాలలో కూడా కంప్యూటర్ నాలెడ్జి తో పాటు ఒక రీడింగ్ కూడా బాగా అలవాటు చేయాలన్నారు.

నేను మొదటి పోస్టింగ్ విజయనగరం జిల్లాలో చేసినప్పుడు ఆఫీస్ ముందు ఒక పెద్ద హోల్డింగ్ పెట్టి అందులో విద్యాభివృద్ధికి సంబంధించిన మంచి మంచి సూక్తులు రాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి మంచి సూక్తులు గోడలపై రాయించాలన్నారు.

ఏదో ఒక రిమోట్ విలేజ్ లో 35 ఇల్లు ఉన్న ఒక గ్రామం నుంచి వచ్చి ఈరోజు కలెక్టరుగా మీ ముందు మాట్లాడుతున్నాను అంటే నా తల్లిదండ్రులు వారు పెంచిన విధానం వారు నేర్పిన విలువలు నాకు అక్షరాభ్యాసం చేసిన బాలరాజు మాస్టారు. విద్యలో ఇన్ని లెన్స్ ఉంటాయి అని నన్ను ఒక ట్రాక్ లో నడిపించిన అన్నపూర్ణ లెక్కల టీచర్ కి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

జిల్లా వ్యాప్తంగా 48 మంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, లు సత్కరించి, జ్ఞాపికా ప్రశంస పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, డిప్యూటీ డిఈఓలు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




















# ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పై నోరుపారేసుకుంటే గుణపాఠం తప్పదు.

## వైసిపి మాజీ ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి పై మండిపడ్డ కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 05:** గతంలో జరగనివి జరిగినట్లు, తప్పుడు ఆరోపణలు పదే పదే చేస్తూ ప్రజలను నమ్మించాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పై నోరుపారేసుకుంటే మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి గుణపాఠం తప్పదని కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి హెచ్చరించారు.

శుక్రవారం నంద్యాల కేసీ కెనాల్ ప్రాజెక్టు చైర్మన్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బన్నూరు రామలింగారెడ్డి మాట్లాడుతూ మహానంది మండలం గోపవరం గ్రామంలోని చిన్న ఘటనపై, తప్పుడు ప్రచారం ఆపాలని, నిజా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని శిల్పా చక్రపాణిరెడ్డికి హితవు పలికారు. బాధితుడి పాత గాయాలు చూపించి కొత్తగా తెలుగుదేశం పార్టీ నాయకులు కత్తితో దాడి చేసి, కారంపొడి చల్లినట్టుగా అపోహలు సృష్టించి, ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో గొడవలు సృష్టించడం వైసీపీ నాయకులు, శిల్పాకు మంచిదికాదని హితవు పలికాడు. గత ఐదేళ్ల పాలనలో శ్రీశైలం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మీరు చేసిన అరాచకాలు అనేకం ఉన్నాయని, గ్రామాల్లో కక్షలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసి, గొడవలు సృష్టించడమే పనిగా పెట్టుకోవడం సరికాదని ఆయన మండిపడ్డాడు.



ప్రతిసారి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పై అవాకులు చవాకులు మాట్లాడడం అలవాటుగా మార్చుకున్నాడని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. గ్రామాల్లో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న శిల్పా చక్రపాణిరెడ్డి, ఆయన అనుచరులు వైసీపీ నాయకులపై జిల్లా పోలీసులు దృష్టిపెట్టి గ్రామాల్లో ప్రశాంతవాతావరణం కాపాడాలని బన్నూరు రామలింగారెడ్డి కోరారు. శిల్పా నువ్వు చేసిన అవినీతి, అక్రమాలు మా టీడీపీ ప్రభుత్వం బయటకు తీస్తుందని, పూర్తి వివరాలతో నిన్ను బొక్కలో వేయడం ఖాయం అన్నారు. నిన్ను ఓడించారని శ్రీశైలం నియోజకవర్గం ప్రజలపై కక్ష కట్టడం, ప్రశాంత గ్రామాల్లో అశాంతి నెలకొల్పాలని చూడడం భవ్యం కాదన్నారు. గత ఇదేళ్ళ వైసీపీ పాలనలో నువ్వు చేయలేని అభివృద్ధి, మా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఏడాదినర టీడీపీ పాలనలో సుమారు రూ. రెండు వందల కోట్ల నిధులతో శ్రీశైలం నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని, అది జీర్ణించుకోలేకపోతే ఎలా చక్రపాణి రెడ్డి అని బన్నూరు రామలింగారెడ్డి అన్నారు.

## గాజులపల్లె వాసి ఫరహానకు డాక్టరేట్.

**ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 05:** మహానంది మండలం గాజులపల్లె మెట్టకు చెందిన పఠాన్ మాలి భాష కుమార్తె ఫరహానకు అనంతపురం జిల్లా శ్రీక్రిష్ణదేవరాయ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ దక్కింది. ప్రొఫెసర్ ఎం.వి లక్ష్మయ్య పర్యవేక్షణలో "ఫిజికల్ స్టడీస్ ఆన్ ది ప్రాపర్టీస్ ఆఫ్ ఏఐ డోప్ డు జెడ్ ఎన్ వో థిన్ ఫిలిమ్స్ బై ఆర్ ఎఫ్ మ్యాగ్న ట్రాన్ స్పటరింగ్ (ఫిజిక్స్)" అంశం పై పరిశోదన చేసినందుకు డాక్టరేట్ ప్రదానం చేశారు. పరిశోధనలో భాగంగా అంతర్జాతీయ,జాతీయ సమావేశాల్లో 13 సార్లు పాల్గొని 7 పరిశోధన పత్రాలు ప్రచురించారు. ఉన్నత చదువులు చదివి డాక్టరేట్ అందుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ఫరహానను అభినందించారు.



## మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్ ,ఎన్ఎండి ఫయాజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 05:** అంతిమ దైవ ప్రవక్త మహమ్మద్ సోల్లెలాహు అలైహి వసల్లం రహ జన్మదినం పురస్కరించుకొని నంద్యాలలో అంగరంగ వైభవంగా మీలాదున్ నబి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరై యువకులతో కలిసి భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రక్త దాన శిబిరం, అన్నదాన శిబిరాన్ని ప్రారంభించి అన్నదాన వితరణ చేయడం జరిగింది.



## శ్రీశైలం నియోజవర్గంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది.

**-మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 05:** నంద్యాల మండలం అయ్యాలూరి వద్ద శ్రీశైలం నియోజకవర్గం గోపవరం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త సురేష్‌పై దుండగులు కారంపొడి చల్లి క్రూరంగా దాడి చేశారు. ప్రస్తుతం ఆయన నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.గాయపడిన సురేష్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ శ్రీశైలం నియోజకవర్గంలో "రెడ్ బుక్ రాజ్యాంగం" నడుస్తోందని,ఇప్పటికే నాలుగు హత్యలు చోటుచేసుకున్నాయని,టిడిపి నాయకుల అరాచకాలను అడ్డుకునే ధైర్యం చూపినందుకే సురేష్‌పై దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన దుండగులపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో వైసిపి తరపున పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## పాణ్యం మండలంలోని వారికె స్థానిక ఉద్యోగాలు ఇవ్వాలి.

**ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 05:** పాణ్యం మండలం లో స్థానికులకు 70% నిరుద్యోగులు కు ఉన్నత స్థాయి ఉద్యోగలు ఇవ్వాలి ఎన్ ఎస్ యు ఐ బత్తిని ప్రతాప్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చారు. పాణ్యం మండలం లో సోలార్, గ్రీన్ కో కంపెనీ లు ఏర్పడి దాదాపుగా నాలుగు సంవత్సరాలనుండి పాణ్యం మండలం చుట్టూ ఉన్న గ్రామాల స్థానిక యువతకు సెక్యూరిటీ జాబ్ లకు మాత్రమే పరిమితం చేస్తున్నారు.ఎక్కడోఉన్న బీహార్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఇతర రాష్టాలనుండి పెద్ద పెద్ద పోస్టులు సూపర్ వైజర్, ఇంజనీర్లు, ఆపేరేటర్ గా కేటాంచి వారికీ లక్షలు లలో జీతాలు ఇస్తున్నారు . పాణ్యం మండలం లో పాలిటిక్నిక్, డిగ్రీ, పీజీ, టీటీసీ ఇంజనీరింగ్ లు చదివిన విద్యార్థులు వందల సంఖ్యలో ఉన్నారు. సోలార్ కంపినీలో పనిచేస్తున్న ప్రతి కార్మికులు12 గంటల బారాన్ని 8 గంటలకు తగ్గించాలి, ఏదైనా ప్రమాదం జరుగుతే 25 లక్షలు ఇవ్వాలి. కుటుంబ లో ఒకరికి ఉద్యోగం కల్పించాలి.ఆనుకొని ప్రమాదం జరిగితే హాస్పిటల్ ఖర్చులకు 5లక్షలు ఇవ్వాలి . అని ఎమ్మార్వో నరేంద్రనాథ్ రెడ్డి కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో మండలం నాయకుడు తిరుమలేష్,సూరి, గిరి, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎంపికైన లెక్చరర్లు.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ సెప్టెంబర్ 05:** స్థానిక ఎర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న పి. అంజయ్య చౌదరి, సివిక్స్ లెక్చరర్ మరియు డి.బాలచింతలయ్య, ఎకనామిక్స్ లెక్చరర్లు మన జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఈరోజు మన న్యాయ శాఖ మరియు మైనారిటీ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ మరియు మన జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి శంకర్ నాయక్ వీరిద్దరికీ జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డు ప్రశంసా పత్రాన్ని మరియు మెమెంటోను అందించి సత్కరించడం జరిగింది. వీరు విద్యార్థులను క్రమశిక్షణగా ఉండే విధంగా సహకరిస్తూ,కళాశాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేయడం జరిగింది. వీరి సేవలను గుర్తించి జిల్లా అధికారులు ఈ అవార్డును ప్రధానం చేసినందుకు వీరికి కళాశాల ప్రిన్సిపల్ డి.శ్రీనివాసులు, లెక్చరర్లు పి.బాలచంద్రుడు, బాలరాజు, గోవింద స్వామి నాయక్, ఇతర లెక్చరర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు అందరూ శుభాభినందనలు తెలియజేశారు.





# మహనీయులను,శాస్త్రవేత్తలను, సంఘుసేవకులను అనుక్షణం స్మరించుకోవాలి.

## సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ.

**ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 05:**

సెప్టెంబర్ 05 న శ్రీ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మరియు మదర్ థెరిసా వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 5 న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మరియు మానవతావాది అమ్మ మదర్ థెరిసా వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూల మాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు.వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. 1) డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888 మద్రాసు లో తిరుత్తణి లో సర్వేపల్లి వీరాస్వామి ,సీతమ్మ దంపతులకు జన్మించారు.రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టిన మహనీయులు శ్రీసర్వేపల్లి రాధాకృష్ణన్ గురువు మరో రూపమే సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రపంచంలో తల్లిదండ్రుల తర్వాత మొదటి స్థానం గురువులకే



దక్కుతుంది ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే కాబట్టి వారిని గౌరవించడం అంటే దేశాన్ని గౌరవించడం అవుతుంది. సర్వేపల్లి రాధాకృష్ణన్ తత్వ శాస్త్రంలో డాక్టరేట్ పొందిన మహనీయులు. భారతరత్న ప్రవేశపెట్టిన తొలి సంవత్సరంలోనే భారతరత్న అవార్డు పొందిన మహనీయుడు. ఈయన 17- 4 - 19 75 స్వర్గస్తులైనారు. ఇటువంటి మహనీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు. 2) మదర్ థెరీసా ఆగష్టు 26, 1910 జన్మించారు.ఈమె అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్. భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ అఫ్ ఛారిటీని మన భారతదేశంలోని కోల్కతా(కలకత్తా) లో 1950 లో స్థాపించారు.45 సంవత్సరాల పాటు మిషనరీస్ అఫ్ ఛారిటీని భారత దేశంలో మరియు ప్రపంచంలోనిఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ పేదలకు, రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసారు.మాల్కం ముగ్గేరిడ్జ్ చే రచింపబడిన సమ్ థింగ్ బ్యూటిఫుల్ ఫర్ గాడ్ అనే పుస్తకం మరియు డాక్యుమెంటరీ ద్వారా 1970 లనాటికి మానవతావాది మరియు పేద ప్రజల మరియు నిస్సహాయుల అనుకూలురాలిగా అంతర్జాతీయ కీర్తిని పొందారు. ఈమె తన మానవసేవకు గాను 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని మరియు 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైనభారతరత్నను పొందారు.మదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి, కుష్టు మరియు క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, ఆహార కేంద్రాలను, బాలల మరియు కుటుంబ సలహా కార్యక్రమాలను, అనాథ శరణాలయాలను మరియు పాఠశాలలను స్థాపించింది.ఆమె అనేక మంది వ్యక్తులు, ప్రభుత్వాలు మరియు సంస్థలచే ప్రశంసింపబడిన మహోన్నతమైన స్త్రీమూర్తి .ఈమె 5-9-1997స్వర్గస్తులైనారు. ఇటువంటి మహనీయురాలిని ఎల్లవేళలా స్మరించుకుంటూ విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# దివ్యాంగులకు అండగా నిలుస్తాం. !

**తెలుగుదేశం యువనేత ఎన్.ఎం.డి. ఫిరోజ్.**

**ఎన్.ఎమ్.డి.ఫిరోజ్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం.**

**దివ్యాంగురాలికి చక్రాల కుర్చీ అందజేసిన దివ్యాంగుల సంక్షేమ సంఘం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06:**

తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్ వార్డు పర్యటనలో, నంద్యాల 25 వ వార్డు లో నివసించే దివ్యాంగురాలు ప్రభావతి ,తనకు చక్రాల కుర్చీ ఇప్పించి,పెన్షన్ మంజూరు అయ్యేలా చూడమని కోరడం జరిగింది. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షురాలు విజయ్ గౌరీ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ కు తెలియ చేశారు. గురువారం ఎన్ఎండి ఫిరోజ్ పుట్టినరోజు పురస్కరించుకుని నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఫిరోజ్ చేతుల మీదుగా దివ్యాంగురాలికి చక్రాల కుర్చీ అందజేశారు.

ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ఆమెకు పెన్షన్ మంజూరూ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎవిఆర్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షురాలు విజయ గౌరీ, నంద్యాల ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాకా శివశంకర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఇమ్మడి రామకృష్ణుడు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.





ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వ్యవసాయం సంస్కరణలు చేపట్టాలి

**సెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి**
ఒక్కో రైతుది ఒక్కో బాధ..ఒక్కో గాధ.. కన్నీరు లేని రైతు కనిపించడు. ఏ పంట వేసినా కన్నీరు దిగమింగుకుని మనకు అన్నం పెడుతున్నాడు. అంటే ఒక్కొక్కరూ ఒక్కో పంటతో మన నోట్లో ముద్ద దిగడానికి, మనం భూమ్మీద బతకడానికి ఆసరాగా నిలబడుతున్నారు. మనకు ఆక్సిజన్ ఎక్కిస్తున్నారు. కానీ వారు మాత్రం ఎలాంటి ఆసరా లేకుండా సత్తువ తగ్గి పోతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారిని గుర్తించడం లేదు. మొన్నటి వర్షాలు, వరదలకు లక్షల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వారిని ఎప్పటికి ఆదుకుంటమో తెలియదు. అరకొర సాయంతో వారిని మోసం చేయడం చూస్తున్నాం. రైతులకు గట్టిగా నిలబడి ఆదుకునే కార్యక్రమాలు చేపట్టాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలకు ప్రోత్సాహాలు పెరగాలి. బ్యాకులు ఇతోధికంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇకపోతే లక్షకోట్ల విలువైన వంటనూనెలు దిగుమతి చేసుకుంటున్నామని ప్రధాని మోడీ తాజాగా తెలిపారు. విదేశీ వస్తువుల కన్నా స్వదేశీ వస్తువులను వాడమని చెప్పారు. జివిఎస్టీ సంస్కరణల గురించి గొప్పలు చెప్పటిన ప్రధాని మోడీ...మార్కెట్లో ఆషాడం సేల్ లాగా జివిఎస్టీని తీసుకుని వచ్చారు. జివిఎస్టీ పన్నుల మోత మోగించింది వారే. ఇప్పుడు తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నది వారే. నిజంగానే సంస్కరణలపై చిత్తశుద్ధివుంటే వ్యవసాయ సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. మనదేశంలో పండే పంటలను తిందామని పిలుపు ఇవ్వాలి. కార్యాచరణ చేపట్టాలి. మన నేలలన్నీ నూనెలు పండిస్తున్నాయి. కానీ ఇక్కడ నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు లాంటి నూనె గింజలు పండించినా ఆదుకునే దిక్కు లేకుండా పోతోంది. నూనెల దిగుమతి కోసం తగలేస్తున్న లక్షకోట్లు తక్కువేం కాదు. తలచుకుంటే ఈ దిగుమతులను ఆపలేని పనికాదు. కానీ మోడీ గత పదేళ్లుగా ఈ విషయంలో ఎందుకు ఆలోచన చేయడం లేదన్నదే ప్రశ్న. దేశీయంగా నూనె




పంటలను ప్రోత్సహించడం పెద్ద పనేం కాదు. ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ అలా చేయడానికి ప్రభుత్వాల వద్ద పథకాలు లేవు. ప్రోత్సహించా లన్న దమ్ము లేదు. అందుకే ఏ పంట వేసినా రైతులు అల్లకల్లోలం అవుతున్నారు. మొన్నటికి మొన్న మామడి రైతు, అంతకుముందు వరి, జొన్న, మొక్కజొన్న రైతులు నానా యాతన పడ్డారు. ఇప్పుడు ఉల్లిరైతుల వంతు కూడా వచ్చింది. రిటైల్‌గా మనమంతా కిలో 25 పెట్టి కొంటున్న ఉల్లి రైతులకు మాత్రం పది రూపాయలకు కూడా గిట్టుబాటు చేయడం లేదు. ఉల్లి రైతులను నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ధర భారీగా పతనమైంది. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు ఉల్లిని రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ధరకు ఇప్పటికే కొంత సరుకును కొనుగోలు చేసింది. అయితే, ఈ ధర తమకు ఏ మాత్రమూ గిట్టుబాటు- కాదని రైతులు చెప్తున్నారు. పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందని, తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించినా పెద్దగా ఫలితం రాలేదు. ఏలా ఇదో ప్రహసనంగా మారుతోంది. ఇటీవల వరకు వర్షాలు కురవడంతో పంట పాడవుతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఉల్లిని దాచుకోవడానికి, అమ్ముకోవడానికి ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం వర్షాలు తెరపివ్వడంతో వెంటనే విక్రయించుకుంటున్నారు. మళ్లీ వర్షాలు పడితే ఉల్లి కుళ్లిపోతుందనే భయం వారిని వెంటాడుతుండడంతో కోతలపై దృష్టి పెట్టారు. ఉల్లి రైతుల కష్టాలు, నష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్ కర్నూలు మార్కెట్ యార్డ్‌లో మార్క్‌ఫెడ్ ద్వారా ఉల్లి కొనుగోలును ప్రారంభించారు. సెప్టెంబర్ నెల మొత్తం ఈ సంస్థ ద్వారానే ఉల్లిని అదే ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించారు. ఎకరాకు 70 క్వింటాళ్ల ఉల్లి దిగుబడి వస్తోంది. క్వింటాలు రూ.1,200 లెక్కన కొంటే రైతుకు రూ.84 వేలు మాత్రమే లభిస్తుంది. ఎకరా ఒక్కంటికీ రూ.66 వేల నష్టం వస్తోంది. తమకు గిట్టుబాటు- ధర కల్పించాలని కోరుతున్నారు. సెప్టెంబర్ మధ్యలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు ఆపేసినా, అక్టోబర్‌లో కొనుగోలు చేయకపోయినా రైతుకు నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు నిర్ణయం ఆలస్యం కావడంతో కొందరు రైతులు అప్పటికే తమ పంటను మరింత తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వచ్చింది. మెత్తబడిన, తడిసిన, కుళ్లిన ఉల్లిని వేరు చేసి తేవాలని మార్క్‌ఫెడ్ అధికారులు చెప్తున్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ నంబరు, ఇ-పాస్ రిసిప్ట్ ఇస్తే సరుకును తీసుకొని రశీదు ఇస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు జమ అవుతాయని అధికారులు చెబుతున్నారు. సకాలంలో ప్రభుత్వం డబ్బులు జమ చేయకపోతే ధాన్యం బకాయిలులాగ ఉల్లి బకాయిలూ మిగిలిపోయే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో ఉంది.సుంకాలు తగ్గించి ఎగుమతులు పెంచాలి. కనీసం రూ.3 వేలకు ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుకుం టున్నారు. ఇకపోతే నూనెల దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా విదేశీ మారకాన్ని మిగిల్చవచ్చు. ఈ డబ్బును రైతులకు కేటాయిస్తే వారు బ్రహ్మాండగా అన్ని నూనె గింజలను పండించగలను మన భూముఉల కూడా అందుకు అనుగుణంగా ఉన్నాయి. ఈ క్రమంలో కేంద్రం నిర్ణయం తీసుకోవాలి. నూనె గింజల పంటలకు ప్రోత్సాహం ఇవ్వాలి. కేవలం పామాయిల్‌పై కాకుండా నువ్వులు, వేరుశనగ పంటలు పండించగి గానుగ నూనెలను ప్రాచుర్యంలోకి తీసుకుని రావాలి. యూరియా వంటి రసాయన ఎరువులకు చెక్ పెట్టాలి. సేంద్రియ వ్యవసాయంతో దేశాన్ని ఆరోగ్యకరంగా నిలపాలి. మన పంటలు మనం తిందామన్న నినాదం రావాలి. అప్పుడు రైతులకు,ప్రజలకు కూడా మేలు జరుగుతుంది. ఇకపోతే అమెరికా పన్నుల భారం రాష్ట్రంలోని ఆక్వా రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. సముద్ర ఉత్పత్తిలోను, రైతులు పెంచే చెరువుల్లో ను రొయ్యలు ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. భారత్ నుండి 67 దేశాలకు ప్రధానంగా అమెరికాకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. దేశ ఉత్పత్తిలో 70 శాతం ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతోంది. దేశ ఎగుమతుల్లో 60 శాతం ఆంధ్రా నుండే. ఇందులో 28 నుండి 30 శాతం అమెరికాకు వెళుతోంది. ఎపి రాష్ట్రంలో జరుగుతున్న రూ.25,000 నుండి రూ.30,000 కోట్ల విలువైన రొయ్యల ఉత్పత్తిలో సింహ భాగం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండే. ఉమ్మడి తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలతోపాటు- ఇటీవల కాలంలో రాయలసీమ జిల్లాల్లో కూడా ఉత్పత్తి జరుగుతోంది. ఆంధ్రతోపాటు- తమిళనాడు, ఒరిస్సా, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ ఉత్పత్తి ఉంది. దేశంలో 10 లక్షలకు పైగా ఆక్వా రైతులు వుండగా రాష్ట్రంలో 2.50 లక్షల రొయ్యల రైతులుంటారని అంచనా. మొత్తం ఆక్వా రంగంపై 30-40 లక్షల మంది ప్రత్యక్ష పరోక్ష ఉపాధి పొందుతున్నారని అంచనా. అమెరికా పన్నుల నేపథ్యంలో దేశ ఆక్వా రంగానికి అందునా ఆంధప్రదేశ్, గోదావరి జిల్లాలకు తీవ్ర నష్టం, కుదుపు ఉంటుంది. ఆక్వా రైతాంగం తీవ్ర ఆందోళన, ఆవేదన, ఆగ్రహంతో ఉన్నారు. అతి పెద్ద దేశమైన చైనా మాదిరిగా ఎదిరించే శక్తి, పన్నులకు ప్రతిగా పన్నులు వేసే ధైర్యం మన ప్రభుత్వానికి లేదు. ఆక్వా ఉత్పత్తులకు దేశీయంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలి. వ్యవసాయ, ఆక్వా రంగ రైతాంగాన్ని ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. కష్టాలతో అనేక సమస్యలను ఎదుర్కొంటూ పండిస్తున్న రైతులకు ఏటా దెబ్బమీద దెబ్బ పడుతున్నా పరిష్కార దిశగా చర్యలు కానరావడం లేదు.

## కళార్చనలో చక్కటి చేతి వ్రాత పోటీలకు విశేష స్పందన.

**తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలలో సబ్ జూనియర్, జూనియర్ ,సీనియర్ విభాగాలలో హ్యాండ్ రైటింగ్ పోటీ.**

**చక్కటి చేతి వ్రాత పోటీలో పాల్గొన్న వెయ్యి మంది విద్యార్థులు.**

**శనివారం శాస్త్రీయ, జానపద నృత్యాలు, ఆదివారం ఆధునిక, దేశభక్తి నృత్యాల పోటీలు.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 06:**
కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న "మాతృభూమికి కళార్చన" పోటీలలో శుక్రవారం చక్కటి చేతివ్రాత పోటీలు నిర్వహించారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో తెలుగు, హిందీ,ఆంగ్ల భాషలలో చక్కటి చేతివ్రాత పోటీలలో వెయ్యి మంది విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను కనపరిచారు.
కళారాధన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ,కార్య నిర్వాహక కార్యదర్శి పత్తి రంగనాథ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కళారాధన కార్యాలయ కార్యదర్శులు మజీద్,వెంకటేశ్వర్లు, సూర్య, మధు పోటీలను పర్యవేక్షించారు.

**శని, ఆదివారాలలో నృత్య పోటీలు:**
శనివారం సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో శాస్త్రీయ, జానపద ఆదివారం ఆధునిక, దేశభక్తి విభాగాలలో సోలో మరియు బృంద కేటగిరిలలో నృత్య పోటీలు ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్ లో నిర్వహిస్తారు.

## జిఎస్టీ సంస్కరణలతో రూ.3,700 కోట్ల నష్టం

**ఎస్‌బిఐ నివేదికలో అంచనా**




**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి**
వస్తు సేవల పన్ను జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ తాజా నివేదికలో తెలిపింది. జీఎస్టీ రేట్ల సవరణల వార్షిక ప్రభావాన్ని ప్రభుత్వం రూ.48 వేల కోట్లుగా అంచనా వేసినట్లు- రిపోర్ట్‌లో పేర్కొంది. వినియోగం, వృద్ధి పెరగడంతో నష్టం రూ.3,700 కోట్లకు పరిమితమవుతుందని, ఇది ఆర్థిక లోటుపై ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. ఈనెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం తీసుకొచ్చారు. జీఎస్టీలో 12, 28 శాతం విభాగాలు తొలగించారు. విలాస వస్తువులపై 40 శాతం పన్ను విధించాలని నిర్ణయించారు.
జీఎస్టీ రేట్ల సవరణలతో బ్యాంకింగ్ రంగానికి వ్యయం తగ్గి, సానుకూల ప్రభావం ఉంటుందని రిపోర్ట్ పేర్కొంది. సవరణకు ముందు జీఎస్టీ రేట్లు- ఐదు శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉండేవి. దాదాపు 295 వస్తువుల జీఎస్టీ రేట్లు- 12 శాతం నుండి 5 శాతం లేదా సున్నాకు తగ్గడంతో ఆ విభాగంలో రి-టైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25-30 బేసిస్ పాయింట్లు- తగ్గొచ్చని రిపోర్ట్ అంచనా. మొత్తం మీద రిటైల్ ద్రవ్యోల్బణం 2026-27 నాటికి 65-75 బేసిస్ పాయింట్లు- క్షీణించవచ్చని పేర్కొంది.
--------------

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.

**లయన్స్ క్లబ్ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాల ప్రదానం.**

**పురస్కారాలు అందుకున్న సుబ్బారెడ్డి,సురేష్,రామ సుబ్బారెడ్డి, తులసి నారాయణ మూర్తి.**



**లయన్స్ క్లబ్ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కార గ్రహీతలతో లయన్స్ క్లబ్ ప్రతినిధులు.**



**సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 05:**
నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు భవిరిశెట్టి శ్రీకాంత్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులుఎమ్ . ఎమ్.సి.సుబ్బారెడ్డి, లెక్చరర్ డాక్టర్ కె.సురేష్, బి. కోడూరు తెలుగు పండితులు రామసుబ్బారెడ్డి, గురు రాజా స్కూల్ గణిత అధ్యాపకులు తులసి నారాయణమూర్తి లకు లయన్స్ క్లబ్ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాలను శాలువా, పూల మాల,తలపాగా, జ్ఞాపిక లతో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ , సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి విశిష్ట అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత విశేషాలను,ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని వివరించారు. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉన్నదని,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దితే దేశ భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుంది అన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదన్నారు.గురువుకు ఉన్నత స్థానం కల్పించిన భారతీయ సంస్కృతి ఔన్నత్యం గొప్పదన్నారు. విద్యార్థులు తమకు విద్యను నేర్పి, జీవితానికి మార్గదర్శకులుగా నిలిచిన గురువులను జీవితాంతం గుర్తించుకోవాలని అన్నారు.పురస్కార్ గ్రహీతలు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. తాము మరింత మెరుగైన ఉపాధ్యాయ సేవలు అందించడానికి ఈ పురస్కారం ప్రోత్సాహం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ రీజియన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జిల్లా చైర్మన్, ఈ కార్యక్రమానికి సహకరించిన భవిరిశెట్టి శ్రీకాంత్, నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతి రెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, సభ్యులు యూసుఫ్ , మేడం చంద్రశేఖర్ ,గురు రాజా పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాదంగా కేరళ కాంగ్రెస్ పోస్ట్

**బీఆర్‌ను అవమానించడమేనంటూ బిజెపి మండిపాటు**



**పాట్నాసెప్టెంబర్ 5 ఆంధ్ర ప్రగతి**
సిగరెట్, పొగాకు, బీడీలపై కేంద్రం నిర్ణయించిన జీఎస్టీలను విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ పెట్టిన పోస్టు వివాదానికి దారి తీసింది. బీడీ, బిహార్ 'బి'తోనే మొదలవుతాయని పేర్కొనడంపై భాజపా మండిపడుతోంది. అసలేం జరిగిందంటే.. కేంద్రం జీఎస్టీ శ్లాబుల్లో మార్పులు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా సిగరెట్, పొగాకుపై ఉన్న 28 శాతం పన్నును 40 శాతానికి పెంచింది. బీడీలపై 28 శాతం పన్నును 18 శాతానికి తగ్గించింది. దీన్ని విమర్శిస్తూ.. కేరళ కాంగ్రెస్ ఓ పోస్టు పెట్టింది. 'బీడీ, బిహార్ బి తోనే మొదలవుతాయి. వాటిని ఇకపై పాపంగా పరిగణించాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఆ తర్వాత ఈ పోస్టును డిలీట్ చేసింది. ఈ క్రమంలోనే ఇది వైరల్‌గా మారగా.. భాజపా నేతలు దీనిపై భగ్గుమంటు-న్నారు. ఇది బిహార్ ప్రజలను అవమానించడమేనని మండిపడతున్నారు. బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ఈ పోస్టుపై ఎక్స్‌లో స్పందించారు. 'మొదట ప్రధాని మోదీ, ఆయన దివంగత తల్లిని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అవమానించింది. ఇప్పుడు మొత్తం బిహార్‌కే అవమానం జరిగింది. ఇది కాంగ్రెస్ నిజమైన లక్షణం అని అన్నారు. భాజపా అధికార ప్రతినిధి షెహబాజ్ పునావాలా కూడా ఇదే వ్యాఖ్యలు చేశారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ దీన్ని ఆమోదిస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఈ పోస్టుపై జేడీయూ నాయకుడు సంజయ్ కుమార్ స్పందిస్తూ.. 'బి అంటే బీడీ మాత్రమే కాదు.. బుద్ధి కూడా.. అది కాంగ్రెస్‌కు లేదు' అని తీవ్ర విమర్శలు చేశారు. బిహార్‌కు ఏదైనా మంచి జరుగుతుందంటే.. అది ఆ పార్టీని చిరాకు పెడుతుందని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుపై కాంగ్రెస్ ఇప్పటివరకు స్పందించలేదు.

# ముగ్గురు ఆటగాళ్ల ఆడటంపై ఆందోళన




ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ కోసం ఎనిమిది దేశాలు తమ జట్లను ప్రకటించాయి. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈసారి టీమ్ ఇండియా ఆసియా కప్ ఆడనుంది. ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది, అయితే ఆసియా కప్‌కు ముందు టీమ్ ఇండియాలో ఉన్న ముగ్గురు ఆటగాళ్లు పెద్ద ఆందోళన కలిగిస్తున్నారు.సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ భారత్‌కు అనుకూలంగా ఉంది. సూర్యకుమార్ కెప్టెన్సీలో టీమ్ ఇండియా 22 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడగా, 17 మ్యాచ్‌ల్లో గెలిచి, 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. అయితే, ఈ సమయంలో సూర్యకుమార్ యాదవ్ బ్యాట్‌తో పరుగులు సాధించలేకపోయారు. సూర్యకుమార్ యాదవ్ 22 మ్యాచ్‌ల్లో 26.57 సగటుతో 558 పరుగులు చేశాడు, ఇందులో ఒక సెంచరీ, నాలుగు అర్ధ సెంచరీలు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ టీమ్ ఇండియాకు కెప్టెన్‌గా లేనప్పుడు, టీ20 ఇంటర్నేషనల్‌లో అతని గణాంకాలు అద్భుతంగా ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ 61 మ్యాచ్‌ల్లో 43.40 సగటుతో 2040 పరుగులు చేశాడు. కెప్టెన్సీకి ముందు సూర్య మూడు సెంచరీలు, 17 అర్ధ సెంచరీలు సాధించాడు. టీ20లలో సూర్యకుమార్ యాదవ్ సగటు 43.40 నుంచి 26.57కి తగ్గింది. ఆసియా కప్‌లో జట్టు విజయం సాధించాలంటే సూర్య బ్యాట్‌తోనూ అద్భుతాలు చేయాల్సి ఉంటుంది.రింకూ సింగ్ ఇప్పటివరకు టీమ్ ఇండియా తరపున 33 టీ20 మ్యాచ్‌లు ఆడగా, అందులో 24 సార్లు బ్యాటింగ్ చేసే అవకాశం వచ్చింది.. బ్యాటింగ్ చేస్తూ 11 సార్లు నాటౌట్‌గా నిలిచాడు. రింకూ టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఇప్పటివరకు 42 సగటుతో 546 పరుగులు చేశాడు. కానీ రింకూ సింగ్ గత రెండు సిరీస్‌లలో పెద్దగా రాణించలేదు. దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో రింకూకు రెండు మ్యాచ్‌ల్లో బ్యాటింగ్ చేసే అవకాశం లభించింది, అయితే రింకూ ఈ రెండు మ్యాచ్‌ల్లో కేవలం 17 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆ తర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో రింకూ రెండు మ్యాచ్‌ల్లో 39 పరుగులు చేశాడు. రింకూ బ్యాట్‌తో ఇప్పుడు ఉత్తరప్రదేశ్ టీ20 లీగ్ లో పరుగులు చేశాడు, అయితే ఇప్పుడు ఆసియా కప్‌లో ఈ ఆటగాడి ఫామ్‌పై అందరి దృష్టి ఉంది. సంజు శామ్సన్ కేరళ క్రికెట్ లీగ్ లో మంచి ఫామ్‌లో కనిపించాడు. సంజు టీ20లలో భారత్ తరపున ఓపెనింగ్ చేస్తున్నాడు, అయితే ఇప్పుడు ఆసియా కప్ కోసం టీ20 జట్టులోకి శుభ్‌మన్ గిల్ ఎంట్రీ ఇచ్చాడు. గిల్ ప్లేయింగ్ ఎలెవన్ లో భాగం కావచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో సంజు సామ్సన్ జట్టులో స్థానం సంపాదించడం కష్టం. కానీ శామ్సన్‌ను మిడిల్ ఆర్డర్‌లో జట్టులో చేర్చుకోవచ్చు.

# ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా తొలి వన్డే సిరీస్ విజయం

## • 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా గెలుపు

దక్షిణాఫ్రికా జట్టు ఇంగ్లాండ్ గడ్డపై చరిత్ర సృష్టించింది. 27 సంవత్సరాలలో తొలిసారిగా, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ గడ్డపై వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. టెంబా బావుమా కెప్టెన్సీలో దక్షిణాఫ్రికా జట్టు ఈ గొప్ప ఘనతను సాధించింది. లార్డ్స్‌లోని చారిత్రాత్మక మైదానంలో జరిగిన రెండవ వన్డే మ్యాచ్‌లో, దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్‌ను 5 పరుగుల తేడాతో ఓడించి ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. దీంతో, దక్షిణాఫ్రికా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌ను దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలుచుకుంది.1998 తర్వాత ఇంగ్లాండ్‌లో దక్షిణాఫ్రికా సాధించిన తొలి వన్డే సిరీస్ విజయం ఇది. 27 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఇంగ్లాండ్ గడ్డపై దక్షిణాఫ్రికా ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను గెలుచుకోవడానికి నాయకత్వం వహించిన కెప్టెన్‌గా టెంబా బావుమా ఇప్పుడు నిలిచాడు. దక్షిణాఫ్రికా చివరిసారిగా 1998లో ఆడమ్ హోలియోకే జట్టును 2-1 తేడాతో ఓడించి ఇంగ్లాండ్‌లో వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ ప్రస్తుత విజయానికి ముందు ఆ జట్టు 2008, 2012, 2017, 2022లో ఇంగ్లాండ్ చేతిలో నాలుగు వన్డే సిరీస్‌లను కోల్పోయారు.మే 1998లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లాండ్ 2-1 తేడాతో




గెలుచుకుంది. ఆ సిరీస్‌లోని మొదటి రెండు మ్యాచ్‌లను దక్షిణాఫ్రికా గెలుచుకుంది. ఆ తర్వాత చివరి మ్యాచ్‌ను ఏడు వికెట్ల తేడాతో గెలుచుకోవడం ద్వారా ఇంగ్లాండ్ తన గౌరవాన్ని కాపాడుకుంది. ఇంగ్లాండ్ జట్టు మరోసారి దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను తన సొంత మైదానంలో కోల్పోయింది. ఇప్పుడు సిరీస్‌లోని మూడవ మ్యాచ్‌ను గెలవడం ద్వారా తన గౌరవాన్ని కాపాడుకునే అవకాశం ఉంది. సిరీస్‌లోని చివరి మ్యాచ్ సెప్టెంబర్ 7న సౌతాంప్టన్‌లో జరుగుతుంది.గురువారం రాత్రి లండన్‌లో ముగిసిన రెండో వన్డే మ్యాచ్ గురించి మాట్లాడుకుంటే, టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన దక్షిణాఫ్రికా జట్టు 8 వికెట్ల నష్టానికి 330 పరుగులు చేసింది. ఐడెన్ మార్క్రామ్, ర్యాన్ రికెల్టన్ జట్టుకు గొప్ప ఆరంభాన్ని ఇచ్చారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్‌ల మధ్య 13.1 ఓవర్లలో 73 పరుగుల భాగస్వామ్యం ఉంది. రికెల్టన్ 33 బంతుల్లో 35 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ టెంబా బావుమా కేవలం నాలుగు పరుగులు చేసి ఔటయ్యాడు. ఐడెన్ మార్క్రామ్ 64 బంతుల్లో ఒక సిక్స్, ఆరు ఫోర్ల సహాయంతో 49 పరుగులు చేశాడు. గొప్ప ఆరంభం ఉన్నప్పటికీ, దక్షిణాఫ్రికా జట్టు 19 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 93 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఇక్కడి నుంచి మాథ్యూ బ్రీట్జ్కే ట్రిస్టన్ స్టబ్స్‌తో కలిసి నాల్గవ వికెట్‌కు 147 పరుగుల భాగస్వామ్యం ద్వారా జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. బ్రీట్జ్కే 77 బంతుల్లో 85 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. అతని ఇన్నింగ్స్‌లో మూడు సిక్సర్లు, ఏడు ఫోర్లు ఉన్నాయి. దీంతో పాటు, స్టబ్స్ 58 పరుగులు సాధించగా, డెవాల్డ్ బ్రెవిస్ 42 పరుగులు జట్టు ఖాతాలోకి చేర్చాడు. ఇంగ్లాండ్ తరపున జోఫ్రా ఆర్చర్ అత్యధికంగా నాలుగు వికెట్లు పడగొట్టగా, ఆదిల్ రషీద్ రెండు విజయాలు సాధించాడు. వీటితో పాటు, జాకబ్ బెథెల్ ఒక వికెట్ తీశాడు. దీనికి ప్రతిస్పందనగా, ఇంగ్లాండ్ జట్టు నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 325 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆతిథ్య జట్టు తరపున జోస్ బట్లర్, జో రూట్ 61-61 పరుగులు సాధించగా, జాకబ్ బెథెల్ 58 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను గెలిపించలేకపోయాడు. దక్షిణాఫ్రికా తరపున నాండ్రే బర్గర్ మూడు వికెట్లు పడగొట్టాడు. కేశవ్ మహారాజ్ రెండు విజయాలు సాధించాడు.

# పాకిస్తాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్ భీకర ప్రదర్శన

ఆసియా కప్‌లో సల్మాన్ అఘా నేతృత్వంలోని పాకిస్తాన్ జట్టు సెప్టెంబర్ 12న ఓమన్‌తో తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఆ తర్వాత భారత్‌తో తలపడనుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు, ఒక పాకిస్తాన్ బ్యాటర్ ప్రమాదకరమైన ఫామ్‌ను సాధించాడు. ఈ తుఫాన్ బ్యాటర్ ఇటీవల యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో తన తుఫాను బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. 175 స్ట్రైక్ రేట్‌తో బౌలర్లను ఓడించడమే కాకుండా, ఒకే ఓవర్‌లో 5 ఫోర్లు కొట్టడం ద్వారా ప్రదర్శనను కూడా దోచుకున్నాడు.నిజానికి ఈ బ్యాట్స్‌మన్ పాకిస్తాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్. యూఏఈలో ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, యూఏఈ మధ్య జరుగుతున్న టీ20 అంతర్జాతీయ ట్రై సిరీస్‌లో 5వ మ్యాచ్‌లో ఫఖర్ జమాన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. మూడవ స్థానంలో బ్యాటింగ్ చేసిన ఫఖర్ జమాన్ 44 బంతుల్లో 77 పరుగులు చేశాడు. ఈ పాకిస్తాన్ ఓపెనర్ 175 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇందులో 10 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. గొప్ప విషయం ఏమిటంటే ఇన్నింగ్స్ చివరి వరకు, ఏ యూఏఈ బౌలర్ కూడా అతన్ని అవుట్ చేయలేకపోయాడు.ఫఖర్ జమాన్ ఒక బౌలర్‌ను వెంబడించి తన ఓవర్‌లో వరుసగా ఫోర్లు కొట్టాడు. నిజానికి, ఇది మొదటి ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ముహమ్మద్ జావద్ ఉల్లా బౌలింగ్ చేస్తున్నప్పుడు జరిగింది. ఫఖర్ జమాన్ మొదటి బంతికి రెండు పరుగులు చేశాడు. ఆ తర్వాత, అతను వరుసగా 5 బంతుల్లో 5 ఫోర్లు కొట్టాడు. ఈ విధంగా, అతను ఈ చివరి ఓవర్‌లో 22 పరుగులు చేశాడు. దీని ఆధారంగా, పాకిస్తాన్ 5 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసి మ్యాచ్‌ను 31 పరుగుల తేడాతో గెలుచుకుంది. ఫఖర్ జమాన్ ఈ ఫామ్‌లో ఉండటం ఆసియా కప్ పరంగా పాకిస్తాన్‌కు శుభవార్త.ఆసియా కప్‌నకు పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారీస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారీస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ షాహఫ్‌జాబ్, సలీమ్‌జాదా ఫర్హాన్, మహ్మద్ షాహఫ్జా ఫర్హాన్, సలీం సుఫియాన్ ముఖీమ్.




# చరిత్ర సృష్టించిన సబలెంకా

## ఫైనల్‌కు దూసుకెళ్లిన అరీనా సబలెంకా



ప్రతిష్ఠాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్‌లో టాప్ సీడ్ బెలారస్ బ్యూటీ అరీనా సబలెంకా ఫైనల్‌కు దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం శుక్రవారం తెల్లవారు జామున జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో టాప్ సీడ్ అరీనా సబలెంకా 4-6, 6-3, 6-4 తేడాతో నాలుగో సీడ్ జెస్సికా పెగులాను ఓడించింది. ఈ గెలుపుతో వరుసగా మూడు సార్లు యూఎస్ ఓపెన్ ఫైనల్ చేరిన ప్లేయర్‌గా సబలెంకా రికార్డ్ నమోదు చేసింది. 2023, 2024తో పాటు తాజా ఎడిషన్‌లోనూ సబలెంకా ఫైనల్ చేరింది. గతేడాది జరిగిన ఫైనల్లోనూ పెగులాను సబలెంకా చిత్తు చేసింది. మరోసారి పెగులాపై పై చేయి సాధించింది. ఫైనల్లో విజయం సాధిస్తే యూఎస్ ఓపెన్‌లో హ్యాట్రిక్ టైటిల్స్ గెలిచిన రెండో ప్లేయర్‌గా నిలుస్తుంది. 2012-2014 మధ్య అమెరికా స్టార్ సెరెనా విలియమ్స్ వరుసగా మూడు టైటిళ్లు గెలిచింది.పెగులాతో 2 గంటల 40 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో సబలెంకా తొలి సెట్‌ను కోల్పోయింది. ఈ సెట్‌లో సబలెంకా అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. రెండో సెట్‌లో పుంజుకున్న ఈ వరల్డ్ నెంబర్ 1 ప్లేయర్..తనకే సాధ్యమైన పవర్‌ఫుల్ గేమ్‌తో పెగులాను ఒత్తిడిలోకి నెట్టింది. చివరి వరకు ఆధిక్యం కాపాడుకొని సెట్‌ను సొంతం చేసుకుంది. ఆఖరి సెట్‌లో బ్రేక్ పాయింట్స్ సాధించిన సబలెంకా సునాయస విజయాన్నందుకొని ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ మ్యాచ్‌లో సబలెంకా 8 ఏస్‌లతో పాటు 43 విన్నర్లు కొట్టగా.. నాలుగు డబుల్ ఫాల్ట్స్ చేసింది. 7 బ్రేక్ పాయింట్స్ అవకాశాలు రాగా.. మూడింటిని ఖాతాలో వేసుకుంది. మరోవైపు పెగులా 3 ఏస్‌లతో పాటు 21 విన్నర్లు కొట్టింది. 4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 32 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. 7 బ్రేక్ పాయింట్స్ అవకాశాల్లో రెండింటిని మాత్రమే సొంతం చేసుకుంది. సబలెంకా మొత్తం 90 పాయింట్స్ రాబట్టగా.. పెగులా 88 పాయింట్స్‌కే పరిమితమైంది. సబలెంకా 16 గేమ్స్ గెలిస్తే.. పెగులా 13 గేమ్స్ గెలిచింది. ఆదివారం జరిగే ఫైనల్లో సబలెంకా.. అమెరికా స్టార్ అమాండా అనిసిమోవాతో తలపడనుంది.

# ప్రపంచకప్ 2027 నుంచి ఇంగ్లండ్ ఔట్..?

ఒకప్పుడు వన్డే క్రికెట్‌లో తిరుగులేని ఆధిపత్యం చూపించిన ఇంగ్లండ్ జట్టు ఇప్పుడు కష్టాల్లో పడింది. 2019లో వన్డే ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్, 2027లో జరగబోయే ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించలేని ప్రమాదంలో చిక్కుకుంది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో దారుణంగా పడిపోవడమే దీనికి ప్రధాన కారణం.2023లో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్ ప్రదర్శన అందరినీ నిరాశపరిచింది. ఆ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్, లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఆ తర్వాత కూడా వన్డే క్రికెట్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయలేకపోయింది. దీని ఫలితంగా ఐసీసీ వార్షిక వన్డే ర్యాంకింగ్స్‌లో ఆ జట్టు ఎనిమిదో స్థానానికి పడిపోయింది. 2027 ప్రపంచకప్ ఆతిథ్య దేశాలైన దక్షిణాఫ్రికా, జింబాబ్వే ఆటోమేటిక్‌గా అర్హత సాధిస్తాయి. వాటితో పాటు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-8లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫై అవుతాయి. ప్రస్తుతం ఇంగ్లండ్ ఎనిమిదో స్థానంలో ఉన్నప్పటికీ, జింబాబ్వే, దక్షిణాఫ్రికాకు ఆతిథ్యం హోదాలో స్థానం కల్పిస్తే, ఇంగ్లండ్ తొమ్మిదో స్థానానికి పడిపోతుంది. దీంతో నేరుగా ప్రపంచకప్‌కు అర్హత లభించదు.ఇంగ్లండ్ ఆటగాళ్లు టెస్టు, టీ20 ఫార్మాట్‌లకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని, వన్డే క్రికెట్‌పై దృష్టి పెట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గత ఒక సంవత్సరంలో ఇంగ్లండ్ కేవలం మూడు వన్డేలు మాత్రమే గెలిచి, పేలవమైన గెలుపు/ఓటమి నిష్పత్తిని నమోదు చేసుకుంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, ఇంగ్లండ్ 2027 ప్రపంచకప్‌లో చోటు కోసం క్వాలిఫయర్స్ ఆడాల్సి వస్తుంది.ప్రపంచ క్రికెట్‌లో ఒకప్పుడు నెంబర్ వన్ జట్టుగా వెలిగిన ఇంగ్లండ్ ఇప్పుడు ఎదుర్కొంటున్న ఈ సంక్షోభం, అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. జట్టు యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకుని, ఆటగాళ్లలో వన్డే క్రికెట్‌పై ఆసక్తి పెంచడం అవసరం. లేకపోతే, ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో ఇది ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.



# రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్

భారత క్రికెట్ జట్టులో చోటు సంపాదించడానికి చాలా మంది ఆటగాళ్ళు తరచుగా ఇబ్బంది పడుతుంటారు. జట్టులో చోటు సంపాదించాలంటే, ఆటగాళ్ళు దేశీయ, ఐపీఎల్‌లో సత్తా చాటాల్సి ఉంటుంది. తద్వారా వారు భారత జట్టులో చోటు సంపాదించగలరు. ఇంతలో, ఓ ఆటగాడు దులీప్ ట్రోఫీ 2025లో తన అద్భుతమైన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించినప్పటికీ, ఈ ఆటగాడు భారత జట్టులో చోటు సంపాదించలేకపోతున్నాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్‌లో జరుగుతున్న 2025 దులీప్ ట్రోఫీ రెండవ సెమీఫైనల్లో వెస్ట్ జోన్ బ్యాట్స్‌మన్, చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌తో అతను వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి తిరిగి తీసుకువచ్చి బలమైన స్థితికి తీసుకువచ్చాడు. అతని ఇన్నింగ్స్ వెస్ట్ జోన్ జట్టును క్లిష్ట పరిస్థితి నుంచి రక్షించి బలమైన స్థితిలో ఉంచడానికి పనిచేసింది. ఈ సమయంలో రుతురాజ్ గైక్వాడ్ బౌండరీల వర్షం కురిపించాడు. కానీ, చివరికి అతనికి మ్యాచ్ మధ్యలో ఊహించని సంఘటన చోటు చేసుకోవడంతో అతని హృదయాన్ని ముక్కలు చేసేసింది.దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో, వెస్ట్ జోన్ టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. అయితే, జట్టుకు చాలా చెడ్డ ఆరంభం లభించింది. ఓపెనర్లు త్వరగా పెవిలియన్‌కు తిరిగి వచ్చారు. జట్టు స్కోరు రెండు వికెట్లు కోల్పోయి 10 పరుగులు మాత్రమే అయింది. జట్టు ఇబ్బందుల్లో ఉన్నట్లు కనిపించింది. ఇటువంటి పరిస్థితిలో, రుతురాజ్ గైక్వాడ్ క్రీజులోకి అడుగుపెట్టి తన బాధ్యతను చాలా చక్కగా నిర్వర్తించాడు. అతను మొదట వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఆర్య దేశాయ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిర్వహించాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 82 పరుగుల ముఖ్యమైన భాగస్వామ్యం నెలకొల్పారు. దేశాయ్ 40 పరుగులు అందించగా, గైక్వాడ్ నిరంతరం పరుగులు చేస్తూ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత, గైక్వాడ్‌కు శ్రేయాస్ అయ్యర్ మద్దతు లభించింది. అయితే, అయ్యర్ ఎక్కువ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. 28 బంతుల్లో 25 పరుగులు చేసిన తర్వాత అవుట్ అయ్యాడు. కానీ ఈలోగా, గైక్వాడ్ పరుగులు సాధించే వేగాన్ని కొనసాగించి తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు.రుతురాజ్ గైక్వాడ్ చాలా సంయమనంతో బ్యాటింగ్ చేసి 131 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో నిరంతరం ఫోర్ల వర్షం కనిపించింది. సెంచరీ చేరుకునే సమయంలో అతను 16 ఫోర్లు కొట్టాడు. టీ సమయం వరకు, అతను అజేయంగా 121 పరుగులతో ఆడుతూ జట్టును బలమైన స్థితికి తీసుకెళ్లాడు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# పాలక్ అంద చందాలకు పరేషాన్

: ప్రముఖ టీవీ నటి శ్వేతా తివారీ నటవారసురాలు పాలక్ తివారీ పరిచయం అవసరం లేదు. సైఫ్ అలీఖాన్ నటవారసుడు ఇబ్రహీం అలీఖాన్ గాళ్ ఫ్రెండ్ గా ఈ అమ్మడి పేరు ఇటీవల ఎక్కువగా వార్తల్లో నిలిచింది. పాలక్ బిజ్లీ బిజ్లీ అనే మ్యూజిక్ వీడియోతో వెలుగులోకి వచ్చింది. అటుపై సల్మాన్ ఖాన్‌తో కలిసి %-%కిసి కా భాయ్ కిసి కి జాన్%-% (2023) చిత్రంతో తెరంగేట్రం చేసింది. హారర్ థ్రిల్లర్ చిత్రం %-%ది భూత్నీ%-% (2025), రోమియో %ూ%3లలో కూడా నటించింది. స్టార్ కిడ్ అయినా పాలక్ తనకు తానుగా సినీ రంగంలో ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పింది. సుహానా ఖాన్, అనన్య పాండే వంటి సహనటీమణులతో పోలుస్తూ నేపో కిడ్ అనే ట్యాగ్ ని మోయాల్సి వస్తున్నా, తాను స్వయంకృషితో ఎదగాలనే పట్టుదలను కనబరుస్తోంది. కానీ ఇప్పటికీ పాలక్ ఆరంభ కష్టాలను ఎదుర్కొంటోంది. అయితే పాలక్ పేరు ఇటీవల ఇబ్రహీంతో డేటింగ్ వ్యవహారమై ఎక్కువగా ప్రచారంలోకి రావడంతో తన తండ్రి (తల్లి నుంచి విడిపోయారు) రాజా చౌదరి కుమార్తెకు సూచిస్తూ.. డేటింగుల కంటే నటన, హార్డ్ వర్క్‌పై దృష్టి సారించాలని అన్నారు. మరోవైపు పాలక్ ఇతర నటీమణులతో పోటీపడుతూ సోషల్ మీడియా ల్లో వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా పాలక్ షేర్ చేసిన ఓ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో హాట్ టాపిగ్గా మారింది. పాలక్ అందమైన నియాన్ గ్రీన్ ఫ్రాక్ లో ముచ్చటగా కనిపిస్తోంది. ఇది జీక్యూ ఇండియా కోసం ఫోటోషూట్ అంటూ పాలక్ వెల్లడించింది. దీనిలో హాఫ్ షోల్డర్ డ్రెస్ లో పాలక్ అందచందాల ఎలివేషన్ ప్రధానంగా హైలైట్ అయింది. అయితే ఇటీవలి వరుస ఫోటోషూట్లను పరిశీలిస్తే, పాలక్ పూర్తిగా నటనా కెరీర్ కంటే ఫోటోషూట్లపైనే ఫోకస్ చేస్తోందనే విమర్శలు కూడా వస్తున్నాయి. అయితే అన్నిటికీ చెక్ పెట్టే ఒక గ్రేట్ ఛాన్స్ కోసం పాలక్ ఎదురు చూస్తోంది. ఈ భామ కెమెరా ఎదుట అడుగుపెట్టడానికి ముందే యాంటిమ్: ది ఫైనల్ ట్రూత్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా కూడా పనిచేసింది. మునుముందు నటిగా పెద్ద స్థానం కోసం ప్రయత్నిస్తోంది. దానికి పరిస్థితులు సహకరించాల్సి ఉంది. తన జాతకాన్ని మార్చే ఆ ఒక్క ఛాన్స్ కోసమే ఈ వెయిటింగ్.

# ఆ పాటల కు రికార్డుల మోత ఖాయమట




మెగాస్టార్ చిరంజీవి ఏడు పదుల వయసులో కూడా కుర్ర హీరోలకు సమానంగా వరుస సినిమాలను లైన్ లో పెట్టి చాలా బిజీగా ఉన్నారు. ఆల్రెడీ విశ్వంభర షూటింగ్ ను పూర్తి చేసిన చిరూ, ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మన శంకరవరప్రసాద్ గారు టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అందరికీ మంచి అంచనాలున్నాయి. టైటిల్ గ్లింప్స్ కు అదిరిపోయే రెస్పాన్స్ ఆ అంచనాలకు తగ్గట్టే అనిల్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా, రీసెంట్ గా చిరూ బర్త్ డే సందర్భంగా మూవీ నుంచి రిలీజైన టైటిల్ గ్లింప్స్ అందరినీ ఎంతో ఆకట్టుకుంది. అనిల్ ఈ సినిమాను శరవేగంగా పూర్తి చేస్తుండగా, తాజాగా చిత్ర యూనిట్ మన శంకరవరప్రసాద్ గారుకి సంబంధించిన అప్డేట్ ను షేర్ చేస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను చేసింది. పండక్కి విజువల్ ట్రీట్ గ్యారెంటీ ఆల్రెడీ కేరళలో షూటింగ్ జరుపుకున్న ఈ మూవీ ఇప్పుడు కొత్త షెడ్యూల్ కు రెడీ అయింది. సెప్టెంబర్ 5 నుంచి 19 వరకు ఈ షెడ్యూల్ షూటింగ్ జరగనుందని, ఈ షెడ్యూల్ లో రెండు సాంగ్స్ ను షూట్ చేయనున్నారని, ఈ రెండు పాటలూ రికార్డుల పరంగా మోత మోగించడం ఖాయమని, 2026 సంక్రాంతికి మెగా ఫ్యాన్స్ కు విజువల్ ట్రీట్ తో పాటూ ఫుల్ మీల్స్ ఖాయమని టీమ్ పేర్కొంది. నెక్ట్స్ సమ్మర్ లో విశ్వంభర న్ అక్టోబర్ 5 నుంచి మొదలయ్యే షెడ్యూల్ లో వెంకటేష్ కూడా జాయిన్ కానున్నారని రీసెంట్ గా నిర్మాతల్లో ఒకరైన సాహు గారపాటి తెలిపారు. దీంతో పాటూ చిరూ నుంచి నెక్ట్స్ ఇయర్ విశ్వంభర కూడా రిలీజ్ కానుంది. బింబిసార డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సోషియో ఫాంటసీ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా, నెక్ట్స్ ఇయర్ సమ్మర్ కు విశ్వంభరను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తానని చిరూ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాల తర్వాత చిరంజీవి బాబీ దర్శకత్వంలో ఓ సినిమాను, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మరో సినిమాను లైన్ లో పెట్టారు.

# 'అత్తరు సాయిబు'గా మంచు వారసుడు!



ఏడేళ్ల తర్వాత మంచు వారసుడు మనోజ్ కెరీర్ మళ్లీ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతుంది. వ్యక్తిగత కారణా లుగా ఇంతకాలం ఇండస్ట్రీకి దూరంగా ఉన్న మనోజ్ మళ్లీ గత వైభవాన్ని అందుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఇప్పటికే భైరవం సినిమాతో కంబ్యాక్ అయ్యాడు. ఫలితం సంగతి పక్కన బెడితే? మంచు వారబ్బాయి మళ్లీ వచ్చాడు? అన్న ఆనందాన్ని ఇండస్ట్రీకి కలిగించాడు. త్వరలో మిరాయ్ అనే పాన్ ఇండియా సినిమాతో అలరించడానికి రెడీ అవుతుతున్నాడు. తేజ సజ్జా హీరోగా నటించిన చిత్రంలో మనోజ్ విలన్ గా నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ప్రత్యేకించి మనోజ్ కూడా మంచి కంబ్యాక్ చిత్రంగా నిలుస్తుందని ఆశిస్తున్నాడు. ఈ విజయంతో తెలుగు ప్రేక్షకుల్లో మళ్లీ తలలో నాలుకలా మారుతాడని భావిస్తున్నాడు. అలాగే తానే హీరోగా వాట్ ది ఫిష్ అనే మరో చిత్రం కూడా చేస్తున్నాడు. వాస్తవానికి ఈ సినిమా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి. కానీ షూటింగ్ డిలే కారణంగా ఇంకా సెట్స్ లోనే ఉంది. ఏదీ ఏమైనా ఏడాది ముగింపుకల్లా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ రెండు గాక డేవిడ్ రెడ్డి%-, -%రక్షక్ అనే మరో రెండు చిత్రాలు కూడా కమిట్ అయినట్లు తెలుస్తోంది. వీటితో పాటు అత్తరు సాయిబు అనే మరో చిత్రం కూడా రెడీ అవుతుందని తాజాగా మనోజ్ తెలిపాడు. అత్తరు సాయిబు అన్నది క్యాచీ టైటిల్. తెలుగింట ఈ పేరు ఎంతో ఫేమస్. అత్తరు సాయిబు పాట ఎంత ఫేమస్ అన్నది చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికీ ఆ పాట చాలా చోట్ల మార్మోమ్రోగుతూనే ఉంటుంది. సరిగ్గా ఆ ఫేమస్ సాంగ్ నే మనోజ్ తన సినిమా టైటిల్ గా ఫిక్స్ చేయడం విశేషం. ఇలాంటి టైటిల్ తో సినిమా జనాల్లోకి సులభంగా వెళ్తుంది.





# కూతురి కోసం నవ్వుకునే చిత్రాలు :అలియా

బాలీవుడ్ హీరోయిన్ అలియా భట్ తన కెరీర్ విషయంలో ఓ ఆసక్తికరమైన నిర్ణయం తీసుకున్నారు. ఒకవైపు నటిగా బిజీగా ఉంటూనే, కుటుంబానికి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చే ఆమె, తన గారాల పట్టి రాహా కోసమే ఈ మార్పు చేసుకోబోతున్నట్టు వెల్లడించారు. భవిష్యత్తులో తాను నటించే సినిమాల జోనర్‌ను పూర్తిగా మార్చనున్నట్లు స్పష్టం చేశారు. ఇప్పటివరకు 'గంగూబాయి కతియావాడి', 'రాజీ' వంటి సీరియస్ చిత్రాలతో నటిగా ఎన్నో ప్రశంసలు అందుకున్న అలియా, ఇకపై తేలికపాటి కామెడీ కథలను ఎంచుకోవాలని భావిస్తున్నట్టు తెలిపారు. దీనికి ప్రధాన కారణం తన కుమార్తె రాహా అని ఆమె పేర్కొన్నారు. "ఇప్పటివరకు నా కూతురు రాహా చూసి ఆనందించే ఒక్క సినిమా కూడా నేను చేయలేదు. అందుకే భవిష్యత్తులో తను చూసి నవ్వుకునేలాంటి ఒక సినిమా ప్రపంచాన్ని సృష్టించాలనుకుంటున్నా. నా కూతురే నా జోనర్ మార్పుకు కారణం. ఇప్పటికే కొన్ని ప్రాజెక్టులను అంగీకరించాను, వాటి వివరాలు త్వరలోనే వెల్లడిస్తాను" అని అలియా వివరించారు. ప్రస్తుతం తన భర్త రణ్‌బీర్ కపూర్‌తో కలిసి 'లవ్ అండ్ వార్' చిత్రంలో నటిస్తున్న అనుభవాలను కూడా ఆమె పంచుకున్నారు. షూటింగ్, కుటుంబాన్ని బ్యాలెన్స్ చేయడంపై మాట్లాడుతూ.. "మేమిద్దరం షూటింగ్‌లో ఉన్నప్పుడు రాహాను చూసుకోవడం కాస్త సవాలుగా ఉండేది. ఈ సినిమా షూటింగ్ ఎక్కువగా రాత్రి సమయాల్లోనే జరిగింది. దీంతో పగలంతా రాహాతో గడిపి, రాత్రిపూట షూటింగ్‌కు హాజరయ్యాం. కొన్నిసార్లు రాహా సెట్స్‌కు వచ్చి మాతో సరదాగా గడిపేది" అని ఆమె తెలిపారు.

# ఇకపై స్మార్ట్ స్క్రీన్ థియేటర్లు



సినిమాకి వెళ్లడం అంటే సింగిల్ స్క్రీన్ థియేటర్ లేదా మల్టీప్లెక్స్ స్క్రీన్ ని ఎంపిక చేసుకోవడం. కానీ ఈ రెండు రకాల వీక్షణ మాత్రమే కాదు. ఇకపై మూడో విధానం అమల్లోకి రానుంది. పివిఆర్ ఐనాక్స్ కొత్తగా స్మార్ట్ స్క్రీన్ సినిమాను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. ఆ మేరకు తాజా ఇంటర్వ్యూలో పివిఆర్ ఐనాక్స్ గ్రోత్ %డ% ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోద్ అరోరా మాట్లాడుతూ, కంపెనీ తన స్మార్ట్ స్క్రీన్ సినిమా ఇనిషియేటివ్‌ను ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని, ఈ ఫార్మాట్ టైర్-2 , టైర్-3 పట్టణాలకు క్వాలిటీ ఉన్న సినిమాను తీసుకురావడానికి రూపొందించినది అని తెలిపారు. నేటి సగటు మల్టీప్లెక్స్ టికెట్ ధర రూ. 254 స్థాయిలో ఉంది. దాదాపు 30-35 శాతం తక్కువ ధరకు స్మార్ట్ స్క్రీన్ సినిమా వీక్షణకు అవకాశం కల్పించాలనేది ప్లాన్. భారతదేశంలో సంవత్సరానికి 1,200 కంటే ఎక్కువ సినిమాలు తీస్తున్నారు. కానీ విడుదలకు సరిపడినన్ని స్క్రీన్ లు లేవ్. తగినంత స్క్రీన్‌లు లేనందున ప్రపంచ బాక్సాఫీస్ ఆదాయంలో ఇప్పటికీ ఎనిమిదవ స్థానంలో ఉంది. స్మార్ట్ స్క్రీన్‌లతో థియేట్రికల్ ఆదాయం భారీగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. మల్టీప్లెక్స్ లను తట్టుకోలేని ఆడియెన్ కోసం సినిమాను తీసుకురావడానికి అనుమతిస్తాయి! అని అన్నారు. స్మార్ట్ స్క్రీన్‌లకు గౌర్మెట్ ఫుడ్ కౌంటర్లు ఉండవు. బదులుగా సెల్ఫ్ సర్వీస్ సినిమాహాళ్లుగా ఉంటాయి. %QR% కోడ్‌ల ద్వారా టిక్కెట్లు పుట్టుకొస్తాయి. సీట్ వెతుక్కోవడానికి లొకేటర్లు, పాప్‌కార్న్, స్నాక్స్ కోసం వెండింగ్ మెషీన్‌లు ఉపయోగిస్తారని సమాచారం. టికెటింగ్‌లో కస్టమర్‌లకు ఏఐ సాధనాలు ఉపయోగపడతాయి. డిసెంబర్ నాటికి మొదటి స్మార్ట్ స్క్రీన్‌లు తెరవాలనేది ప్లాన్. మొదటి సంవత్సరంలో 50-60 స్క్రీన్లు వస్తాయి. ఏటా 100 స్క్రీన్‌లను జోడిస్తారు.